నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
సోమవారం 01, జులై 2024




## ఇంటి ఆవరణలో కొచ్చిన అలుగు అరుదైన జంతువు

ఫారెస్ట్ అధికారులకు అందజేత






2 లో..

# ఇంకా విద్య అందని ద్రాక్షేనా...!

- బడి తలుపులు తీయలేదు....
- విద్యార్థులకు పడిగాపులు తప్పలేదు...
- నాలుగు మండలాలకు ఎంఈఓ ఒక్కడే....
- ఇలా ఉంటే ఫలితాలు ఆశించలేం కదా...!



అశ్వాపురం సూర్య (మేజర్ న్యూస్)- ఎప్పుడైతే విద్య, వైద్యం ఉచితం చేస్తారో ఆయా దేశాలు అభివృద్ధి చెందాయని చరిత్ర చెబుతోంది. కానీ ఇంకా మన దగ్గర విద్యాబుద్దులు నేర్చుకోవాలంటే పడిగాపులు కాయడం తప్పడం లేదంటే ఇంకా మనం ఎక్కడ ఉన్నామో ఆలోచిస్తేనే భయమేస్తుంది. ఒకవైపు ప్రైవేట్ స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దాలని... నాణ్యతమైన విద్యను అందించేందుకు చేస్తోన్న ఉన్నతాధికారుల కృషి కేవలం సర్క్యులర్లకే పరిమితమవుతుందే తప్ప క్షేత్ర స్థాయిలో మాత్రం ఫలితం శూన్యమని చెప్పవచ్చు.



2 లో..



## రోడ్డు వేశారు సరే... కరెంటు స్తంభం ఎప్పుడు తీస్తారో....



2 లో..

ఆళ్ళపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- మండల పరిధిలోని గత డిసెంబర్ నెలలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల కింద సిసి రోడ్లు మంజూరయ్యాయి. ఈ సీసీ రోడ్లు వేసేటప్పుడు అధికారుల నిర్లక్ష్యంతో నడిరోడ్డుపై ఉన్న కరెంటు స్తంభాలు తొలగించకుండానే రోడ్లు వేయడం జరిగింది.

## బ్లాక్ మార్కెట్ కి ఎరువులు..

-ఏజెన్సీ ప్రాంతంలో యదేచ్ఛగా వ్యాపారం
-నిబంధన పాటించని.. వ్యాపారస్తులు



2 లో..

## రూ.20లక్షలు ఇస్తే అంతా మేం చూసుకుంటాం..!!

-కుల సంఘాలు రాకుండా మేనేజ్ చేస్తాం....!!
-లేకుంటే మీ భూమిలో రాత్రికి రాత్రే గుడిశెలు వేయిస్తాం..!!
-బోడ వీరన్న, రామకృష్ణలకు చెందిన భూమిపైకి కొందరు దౌర్జన్యం..??
-భూమి లోనికి అక్రమంగా ప్రవేశించి బెదిరింపులు..?
-జెండాలు పాతేందుకు యత్నం.. అడ్డుకున్న వారిపై దాడి
-గతంలోనూ బెదిరించి రూ.50వేల వసూలు..??
-బాధితుల ఫిర్యాదు మేరకు ఎఫ్ఐఆర్ నమోదు చేసిన ఎస్ఐ
-పలు సెక్షన్లు నమోదు చేసి రిమాండ్‌కు తరలింపు..

2 లో..



ఫైల్ ఫోటో...

# ఇంకా విద్య అందని ద్రాక్షేనా...!

అందుకేనేమో తల్లిదండ్రులు పైసలు పోతే పోనీ పిల్లల భవిష్యత్తు బాగు పడుతుందని ఆశతో ఎంత కష్టమైనా... నష్టమైనా ప్రైవేట్ స్కూళ్ల వైపు మొగ్గు చూపుతున్నారు. కానీ నిరుపేదల పరిస్థితి దయనీయం... వారి పిల్లల భవిష్యత్ అగమ్య గోచరం. దీనంతటికీ కారణం ఆ శాఖ అధికారుల పర్యవేక్షణ లోపం వల్లే ఉన్నతాధికారులు, మంత్రులు కంటున్న కలలు సాకారం కావడం లేదని విద్యావంతులు అభిప్రాయ పడుతున్నారు. తల్లిదండ్రుల ఆవేదన, ఆందోళన... ఉపాధ్యాయుల నిర్లక్ష్యం, అలసత్వం ఏంటో తెలుసుకుందామంటే వివరాల్లోకి వెళ్లాల్సిందే మరీ... శనివారం ఉదయం 9గంటలు దాటినప్పటికీ నెల్లిపాక బంజర ప్రాథమిక పాఠశాల తలుపులు తెరవకపోవడంతో బడికి వచ్చిన విద్యార్థులంతా ఎండలో రోడ్డుపైనే నిలబడిపోయారు. విద్యార్థులు సమయంకంటే ముందుగా వచ్చారనీ తల్లిదండ్రుల వాదన. బడి పంతులు సమయానికి రాక విద్యార్థులు పడిగాపులు కాశారు. 11 గంటలు అయినా పాఠశాలకు ఉపాధ్యాయులు ఎప్పుడు వస్తారోనని ఎదురుచూస్తున్న పరిస్థితి నెలకొంది. ప్రభుత్వ పాఠశాలలో పనితీరు సరిగా లేక ప్రైవేటు స్కూళ్ల వైపు విద్యార్థుల తల్లిదండ్రులు మొగ్గు చూపడానికి ఇలాంటి సంఘటనలు అద్దం పడుతున్నాయి. ఉపాధ్యాయుల పనితీరు యావత్ విద్యా వ్యవస్థనే నిర్వీర్యం చేసేలా ఉందని స్థానికులు మండి పడ్డారు. కాగా, ఈ స్కూలు ఆర్ అండ్ బి రహదారి పక్కనే ఉండడం ఒక ఎత్తయితే ఆ పాఠశాలకు ప్రహరీ గోడ లేకపోవడం మరో ట్విస్ట్ కావడంతో తల్లిదండ్రులు తమ పిల్లలు స్కూల్ కు వెళ్లి తిరిగి క్షేమంగా ఇంటికి వస్తారో లేదోనని జంకుతున్నారు. ఒకటవ తరగతి నుండి 5వ తరగతి చదువుకునే విద్యార్థిని విద్యార్థులు అతి రద్దీగా ఉండే ఆ రహదారి విద్యార్థులకు ఏ క్షణం ఏం జరుగుతుందోనని తల్లిదండ్రులు ఆందోళన చెందటం సమయానికి టీచర్లు రాకపోవడంతో పిల్లలు అనేక ఇబ్బంది పడుతున్నారని తల్లిదండ్రులు భయాందోళనకు గురవుతున్నారు. ప్రభుత్వ నిబంధన ప్రకారం ప్రైమరీ స్కూలు 9 గంటలకు పాఠశాల ప్రారంభించి సాయంత్రం 4 గంటలకు ముగించాలని నిబంధన ఉన్నప్పటికీ ఉపాధ్యాయులు వారి ఇష్టానుసారంగా స్కూలుకు హాజరువేసి బయట విహరిస్తుంటే ఉదయం 11 గంటలకు పాఠశాలకు వచ్చి విద్యార్థులకు మూడు గంటల్లో వాళ్లకు పాఠాలు చెప్పి ఏ విధంగా వాళ్లను ప్రయోజకులు చేస్తారనేది ప్రశ్నార్థకంగా మారింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలకు అనేక మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నా ఫలితం దక్కటం లేదు. ప్రైవేటు పాఠశాలలకు పంపించడం ద్వారా అధిక ఫీజులతో మధ్య తరగతి, నిరుపేదలకు భారం పడుతుందనే దృష్టితో ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులు సమకూర్చి లక్షల్లో జీతాలు ఉపాధ్యాయులకు చెల్లిస్తోంది ప్రభుత్వం. నిజాయతీగా విద్యబుద్ధులు నేర్పించాల్సిన ఉపాధ్యాయులు నిర్లక్ష్యం, అలసత్వంతో వ్యవహరిస్తుంటే విద్యార్థులకు ఏం న్యాయం జరుగుతుందని పిల్లల తల్లిదండ్రులు ఫ్రస్టేషన్ కు లోనవుతున్నారు.

**-ఇక్కడ ఎంఈఓ అందుబాటులో ఉండరు...**

మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ)కి ఆశ్వాపురం మండలంతో పాటు మణుగూరు, పినపాక, కరకగూడెం, మండలాలకు అదనపు బాధ్యతలు అప్పగించడంతోపాటు మండల పరిధిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మిట్టగూడెంలో ప్రధాన ఉపాధ్యాయులుగా బాధ్యతలు అంటగట్టారు. ఒక వ్యక్తి ఇన్ని మండలాలను ఎలా పర్యవేక్షిస్తారని... ఒక రెగ్యులర్ ఎంఈఓనే కేటాయిస్తే సమస్యలు ఇంత జఠిలం కావని విద్యావంతులు అభిప్రాయ పడుతున్నారు. ఒక ప్రక్కన ఈ నాలుగు మండలాల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, ప్రైమరీ స్కూలు, అప్పన ప్రైమరీ స్కూళ్లు ఎక్కువ సంఖ్యలో ఉండడంతో ఆయా పాఠశాలలో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాలు, మరి విద్యార్థుల పర్యవేక్షణ చేయాలి అంటే ఉన్న ఎంఈఓకు అసాధ్యమే. వెంటనే మండల విద్యాశాఖ అధికారులను ఆయా మండలాలకు నియమిస్తే తప్ప బడి పిల్లలు ప్రశాంత వాతావరణంలో చదువుకోగలుగుతారు. ప్రభుత్వం, జిల్లా విద్యాశాఖ అధికారులు వెంటనే చర్యలు తీసుకుని ఎంఈఓ నియమించాలని విద్యార్థుల తల్లిదండ్రులు ముక్త కంఠంతో కోరుతున్నారు.

**-ఎంఈఓ వివరణ కోరగా ...**

నెల్లిపాక బంజర్ ప్రైమరీ స్కూల్లో 10.45 గంటల వరకు పాఠశాల తలుపులు తీయలేదని విషయంపై వివరణ కోరగా ఆ పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు పని చేస్తున్నారని, ఒకరు ప్రమోషన్ రావడంతో బదిలీపై వెళ్లారని, మరొక ఉపాధ్యాయురాలు కనీసం సెలవు కూడా తీసుకోకుండా దుమ్మా కొట్టారని ఎంఈఓ సూర్య విలేఖరికి వివరణ ఇచ్చారు.

# ఇంటి ఆవరణలో కొచ్చిన అలుగు అరుదైన జంతువు

లక్ష్మీదేవి పల్లి,సూర్య (మేజర్‌న్యూస్)– మండలంలోని ఎదురుగడ్డ లోని కళు ్ళ గడ్డ వద్ద సోమరాజు ఇంటి ఆవరణంలోకి ఆదివారం ఓ అరుదైన అలుగు జంతువు వచ్చింది. వర్షాలు పడుతుండడంతో ఈ జంతువులు సాధారణంగా బయటికి వస్తూ ఉంటాయి. ఈ క్రమంలోనే జామాల్ తోట నుండి ఇంటి ఆవరణములకు అలుగు జంతువు రావడంతో వాళ్లు ఆశ్చర్యానికి లోనై. ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించారు. ఆ జంతువును ఫారెస్ట్ అధికారులు కిన్నెరసాని వైల్డ్ లైఫ్ కి తరలించారు. అక్కడ ఆ జంతువుని ఫారెస్టు అధికారులు వదిలారు.. ఈ సందర్భంగా అటవీ జంతువులను ఇలాంటి హాని చేయకుండా ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇవ్వడంతో రాజును ఫారెస్ట్ అధికారులు అభినందించారు.

# రోడ్డు వేశారు సరే...... కరెంటు స్తంభం ఎప్పుడు తీస్తారో....



మండల పరిధి నడిమిగూడెం గ్రామంలో , మర్కోడ్ పంచాయతీలోని ఎస్సీ కాలనీలో ముత్యాలమ్మ గుడి దగ్గర కరెంటు స్తంభాలు నడిరోడ్డు మధ్యలో ఉన్నప్పటికీ అధికారులు సర్వే నిర్వహించి పంచాయతీ అధికారులకు, విద్యుత్ శాఖ అధికారులకు తెలియజేసి స్తంభాలను తొలగించి రోడ్డు వేయాల్సి ఉండగా,వాటిని అలాగే వదిలేసి రోడ్లు వేశారు. దీంతో నూతనంగా నిర్మించిన సిసి రోడ్డుపై ద్విచక్ర వాహనాలు తప్ప ట్రాక్టర్ లు కారు,ఆటోలు తిరిగే అవకాశం లేకుండా పోయిందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కరెంట్ స్తంభం తొలగించాలని ప్రజలుకోరుతున్నారు.

# అనారోగ్యంతో యువతి మృతి

ఆళ్ళపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– మండల పరిధిలోని రాఘవపురం గ్రామానికి చెందిన గొగ్గెల రామయ్య, లక్ష్మి దంపతుల ఏకైక కుమార్తె సంపూర్ణ (28) అనారోగ్యంతో బాదపడుతూ కొత్తగూడెం హాస్పిటల్ లో చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ ఓ ప్రైవేట్ హాస్పిటల్ కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం మధ్యాహ్నం మృతిచెందింది. ఒక్కగానొక్క కుమార్తె అకస్మాత్తుగా మృతిచెందటంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించే తీరును చూసి గ్రామస్తులు కంటతడి పెట్టుకున్నారు.



# రూ.20లక్షలు ఇస్తే అంతా మేం చూసుకుంటాం..!!

చుంచుపల్లి,సూర్య(మేజర్ న్యూస్)–"రూ.20లక్షలు ఇస్తే అంతా మేం చూసుకుంటాం.. కుల సంఘాలు రాకుండా మేం మేనేజ్ చేస్తాం..లేకుంటే మీ భూమిలో రాత్రికి రాత్రే గుడిశెలు వేయిస్తాం.." అంటూ భూమి లోనికి అక్రమంగా ప్రవేశించి బెదిరింపులు.. దౌర్జన్యానికి దిగడమే కాకుండా భూమిలో జెండాలు పాతేందుకు యత్నించి అడ్డుకున్న వారిపై సైతం దాడికి పాల్పడిన కొందరు వ్యక్తులపై కేసు నమోదు అయ్యింది. ఇందుకు సంబంధించిన బాధితులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జూలూరుపాడు మండలం గోపాతండా పంచాయతీ పరిధిలోని మాచినపేటకు చెందిన బోడ వీరన్న, భూక్య రామకృష్ణ కలిసి దండమూడి రవీంద్ర అనే వ్యక్తి వద్ద రామాంజనేయ కాలనీ, వెంకటేశ్వర కాలనీ, చుంచుపల్లి మండలం పరిధిలో గల సర్వే నెంబర్ 137/2అ/1/2, సర్వేనెంబర్ 137/2అ/2, 137/20/1/3లలో 10 ఎకరాల భూమిని రూ ఏడు కోట్లకు బేరం చేసి ది.25.10.2023న అడ్వాన్స్‌గా రూ.20 లక్షలు ఇచ్చారు. అనంతరం ఆ భూమిని డెవలప్ చేయుటకు కన్వర్షన్ పొందారు. సుమారు వారం రోజుల క్రితం లావుడియా ప్రసాద్, కొమరం బుచ్చయ్యతో పాటు మరి కొంత మంది వచ్చి మీరు భూమి కొన్నారు కానీ ఇది మొత్తం 1/70 యాక్ట్‌లో ఉన్నదని, ఇది ప్రభుత్వ భూమి అని, తాము గతంలో ఇక్కడ 200 మందితో గుడిసెలు వేయించినామని, తమకు, తమ పార్టీకి కొంత ఖర్చులు ఉన్నాయని చెప్పి ప్రసాదుకు, బుచ్చయ్యకు చేరో రూ.20 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అడిగిన అమౌంట్ ఇస్తే ఆదివాసి సంఘాల నుండి ఎలాంటి ఇబ్బందులు రాకుండా బుచ్చయ్య చూసుకుంటాడని, లంబాడి సంఘాల నుండి లావుడియా ప్రసాదు చూసుకుంటాడని చెప్పారు. డబ్బులు ఇవ్వకపోతే భూమిలో రాత్రికి రాత్రే గుడిశలు వేయిస్తామని బెదిరించారు. గతంలో కొమరం బుచ్చయ్య మమ్మల్ని బెదిరించి తమ వద్ద రూ 50వేలు తీసుకున్నాడని తెలిపారు. మరలా తిరిగి ఈ నెల 28న మధ్యాహ్నం సుమారు 12 గంటలకు తమ భూమిలోనికి ట్రాలీ ఆటో, ఆటో, మోటార్ సైకిల్లా పై వచ్చిన లావుడియా ప్రసాద్, కొమరం బుచ్చయ్య, నూనావత్ రాంబాబు, బడ శ్రీనివాస్, బట్టు రాంజీ సంపత్, నందినితో పాటు మరి కొంతమంది అక్రమంగా సమావేశమై తమ భూమి లోనికి ప్రవేశించి భూమిలో గుంతలు తవ్వి నష్టం కలిగించారు. దీని విలువ సుమారు రూ 25,వేలు నష్టం వాటిల్లింది. జెండాలు పాతుతామని దౌర్జన్యం చేస్తూ మీకు భూమి ఇక్కడ ఎక్కడిది రా అని బూతులు తిడుతూ చేతులతో బోడ వీరన్నను, భూక్య రామకృష్ణపై దాడికి పాల్పడ్డారు. బాధితుడు బోడ వీరన్న ఫిర్యాదు మేరకు చుంచుపల్లి పోలీసులు లావుడియా ప్రసాద్, కొమరం బుచ్చయ్య, నూనావత్ రాంబాబు, టెడ్ శ్రీనివాస్, బట్టు రాంజీ సంపత్, నందినితో పాటు మరి కొంతమందిపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి రిమాండ్ చేశారు. కాగా వీరి వెనుక పెద్దల హస్తం కూడా ఉందన్న చర్చ జోరుగా సాగుతోంది.

# బ్లాక్ మార్కెట్ కి ఎరువులు..



లక్ష్మీదేవి పల్లి,సూర్య (మేజర్ న్యూస్)– మండలంలోని మారుమూల గిరిజన ప్రాంతమైన బంగారు చేలకలో ఎరువుల షాపుల యజమానులు ఇష్టాసారనుగా వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. ఎరువులను బ్లాక్ మార్కెట్లకు తరలిస్తున్నారు. అడిగే వారు ఎవరూ లేకపోవడంతో గిరిజన ప్రాంతంలో ఉన్న రైతులకు ఎరువుల షాపులు యజమానులు ఆడిందే ఆట పాడిందే పాట లాగా వారి వ్యాపారాలను కొనసాగిస్తున్నారు.. ఇక్కడ వ్యాపారస్తులు ఏది చెబితే అదే నడుస్తుంది. ఆదివారం ఓ ఎరువుల షాపు వద్ద ఎరువులు 3లారీలు వచ్చాయి. అయితే నిబంధన ప్రకారం లారీలో వచ్చిన ఎరువులను గోడంలో దింపాలి. దింపిన తర్వాత స్టాకు బోర్డు పెట్టి ఎరువుల వివరాలను బోర్డు పైన రాయాలి. అలాగే బిల్లుల ద్వారా ద్వారా ఎరువుల బస్తాలను రైతులకు అందించాలి. కానీ ఇక్కడ మాత్రం నిబంధనలకు విరుద్ధంగా లారీ నుండి నేరుగా ట్రాక్టర్లు, బలోరా బండ్లలలో ఎలాంటి బిల్లులు లేకుండా కొంతమంది దళాలులకు ఎరువులను బ్లాక్ మార్కెట్లకు తరలించేందుకు ఎరువులు పంపిణీ చేశారు.నిబంధనలకు విరుద్ధంగా ఇక్కడ జరుగుతున్న తంతును కొందరు రైతులు బహిరంగంగానే ఎరువులను బ్లాక్ మార్కెట్లకు తరలిస్తున్నారని చెప్పుకోవడం కోసం మెరుపు.. ఈ విషయమై మండల అగ్రికల్చర్ ఆఫీసర్ రాకేష్ వివరణ కోరగా.. సంబంధిత షాప్ యజమానికి సంబంధించిన స్టాక్. తో పాటు నిబంధనలకు విరుద్ధంగా ఎరువులను పంపిణీ చేస్తే చర్యలు తీసుకుంటామని వివరించారు.



# కళాకారుల సంక్షేమానికి ప్రభుత్వ దృష్టికి తీసుకువెళతాం



### –డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల

పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్) - తెలంగాణా రాష్ట్రంలోని కళాకారుల సంక్షేమానికి, వారు పడుతున్న ఇబ్బందులను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని డిసిఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.తెలంగాణా రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలు సందర్భంగా పాకలపాటి క్రిష్నయ్య సాంస్కృతిక కళాపీఠం ఆధ్వర్యంలో జరుగుతున్నా జాతీయ స్థాయి నాటకోత్సవాలు, తెలంగాణా ధూమ్ ధామ్ కార్యక్రమాలు మూడొవరోజుకు చేరుకున్నాయి. కేటీపీఎస్ సీతారామ కల్యాణ మండపంలో జరుగుతున్నా ఉత్సవాల్లో భాగంగా ఆదివారం నిర్వహించిన సభలో ముఖ్య అతిధిగా పాల్గొన్న కొత్వాల మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం కట్టుబడి ఉన్నదని అన్నారు. వృద్ధ కళాకారులను పెన్షన్ కొరకు, కళా రంగానికి భావన సదుపాయం, అలనాకారణ దుస్తులు, ఆభరణాలు, పేద కళాకారులకు ఆర్థిక సాయం అందేలా కృషి చేస్తామన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మల్లు భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు ల ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లేలా కృషి చేస్తానని కొత్వాల తెలిపారు.

**–సీనియర్ కళాకారుడు పూతుంబాక కృష్ణప్రసాద్ ను సన్మానించిన కొత్వాల**

ఈ సందర్భంగా మాజీ టీడీపీ జిల్లా అధ్యక్షులు, మాజీ రాష్ట్ర పోలీస్ సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్, సీనియర్ కళాకారులు పూతుంబాక కృష్ణప్రసాద్ ను కొత్వాల శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న అధ్యక్షత వహించగా, పాకలపాటి రోశయ్య చౌదరి, మాజీ జడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, నంది అవార్డు గ్రహీత తాటికొండ నర్సింహారావు, న్యాయ నిర్ణేత పతంగి చెన్నరావు, బి సి సంఘం నాయకుడు ముత్యాల హన్మంతరావు, పెద్దమ్మగుడి మాజీ డైరెక్టర్ ఎస్ వి ఆర్ కే ఆచార్యులు, నాయకులు కాపర్తి వెంకటాచారి, దమ్మపేట కళామండలి అధ్యక్షులు మురహరి నాగరాజు, గడ్డం ప్రసాద్, శనగ రామచందర్, కళ్యాణ్, పాతూరి రాంమోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సీతారామ ప్రాజెక్టు ట్రయల్ రన్ పై వివిధ పార్టీల రైతు సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం

**– ఉద్యమ కార్యాచరణకు సిద్ధం అంటున్న రైతు సంఘం, అఖిలపక్షం.**

ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్). ఇటీవల బిజీ కొత్తూరు దగ్గర ట్రైల్ రన్ చేసిన సీతారామ ప్రాజెక్టు కాలువలు అన్నిటిని విజిట్ చేయాలని అనంతరం ఉద్యమ కార్యాచరణ రూపొందించాలని ఇల్లందు నియోజకవర్గ అఖిలపక్ష రైతు సంఘాల రౌండ్ టేబుల్ సంయుక్త సమావేశం ఆదివారం స్థానిక విటల్ రావు భవన్ లో ఏపూరి బ్రహ్మం అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో అఖిలపక్ష నాయకులు రైతు సంఘాల నాయకులు మాట్లాడుతూ గతం లో దుమ్ముగూడెం ప్రాజెక్టుగా ఉన్నటువంటి దాన్ని గత ప్రభుత్వం సీతారాం ప్రాజెక్టుగా పేరు మార్చారని, ఈప్రాజెక్టు వల్ల మన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అత్యధిక మండలాలకు గ్రామాలకు సాగు నీరు అందించి జిల్లాని సస్యశామలం చేయాలని అటువంటి సంకల్పంతో గత ప్రభుత్వం మాజీ సీఎం కేసీఆర్ చేతుల మీదుగా రోల్లపాడు రిజర్వాయర్ శంకుస్థాపన చేశారన్నారు. దానికి సంబంధించినటువంటి పనులు కూడా ప్రారంభం చేశారు కానీ డిజైన్ ని పూర్తిగా మార్చి మన ప్రాంతానికి సాగునీరు అందకుండా కాలువల ద్వారా నీరు మొత్తం ఇతర జిల్లాలకు మళ్లించే ప్రయత్నం చేశారని పేర్కొన్నారు. ఇటీవల ఆ పనులను ముమ్మురం చేసి బిజీ కొత్తూరు దగ్గర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ట్రైల్ రన్ చేశారని పేర్కొన్నారు.దానిని పూర్తిగా జిల్లా ప్రజలందరూ కూడా వ్యతిరేకిస్తున్నారని,ఈ ప్రాంతం నుంచి తీసుకెళు న్నటువంటి ఈ కాలువల వల్ల ఈ ప్రాంత రైతులు భూములను కోల్పోతున్నారు తప్ప ఈ ప్రాంత భూములకి నీరు అందే పరిస్థితి లేదని వారుఆవేదన వ్యక్తం చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు అఖిలపక్ష,రైతు సంఘాల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి జులై రెండో తారీకు న సీతారాం ప్రాజెక్ట్ కాలువలు అన్నిటిని కూడా విజిట్ చేయాలని తర్వాత దీనిపై ఉద్యమ కార్యచరణ రూపొందించాలని రైతు సంఘాలు అఖిలపక్షం,ఏకగ్రీవంగా తీర్మానించాయని నాయకులు పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఇల్లందు మాజీ శాసనసభ్యులు గుమ్మడి నరసయ్య, టిఆర్ఎస్ జిల్లా నాయకులు దిండిగల్ల రాజేందర్, లక్కినేని సురేందర్, సిపిఎం జిల్లా నాయకులు సయ్యద్ అబ్దుల్ నబి, న్యూ డెమోక్రసీ ఎన్.డి జిల్లా నాయకులు యదలపల్లి సత్యం, తుపాకుల నాగేశ్వరావు, సిపిఐ నాయకులు దేవరకొండ శంకర్, బంధం నాగయ్య, సిపిఎం నాయకులు ఆలేటి కిరణ్, టిడిపి రైతు సంఘం నాయకులు నూతలపాటి వెంకటేశ్వర్లు, సేవాలాల్ సమితి జిల్లా నాయకులు శివ నాయక్, రైతు సంఘం నాయకులు బుర్ర వెంకన్న,సిపిఐ రైతు సంఘం నాయకులు బొల్లికొమరయ్య, బజార్ ఆంజనేయులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## సాగు చేసే ప్రతి రైతుకు రైతుభరోసా వర్తింప చేయాలి



గుండాల, సూర్య (మేజర్ న్యూస్)– ఏజెన్సీ మండలాలైన గుండాల, ఆళ్లపల్లి మండలాలలో అందరూ చిన్న, సన్న కారు రైతులేనని ఎటువంటి ఆంక్షలు లేకుండా సాగు చేసే ప్రతి రైతుకు రైతు భరోసా వర్తింపచేయాలని ఉమ్మడి మండలాల రైతులు, ప్రజా ప్రతినిధులు ఏకగ్రీవంగా తీర్మానించారు. ఆదివారం గుండాల రైతు వేదికలో పిఏసిఎస్ చైర్మన్ గొగ్గేల రామయ్య అధ్యక్షతన రైతు భరోసా పథకం పై సలహాలు, సూచనలకై ప్రత్యేక మహాజన సమావేశం జరిగింది. జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు రైతుల వద్ద పలు సూచనలు, సలహాలు స్వీకరించారు. ప్రతి రైతుకు క్రితం మాదిరిగానే రైతు పెట్టుబడి సాయం అందించాలని రైతులు ఏకగ్రీవంగా తీర్మానించారు. అలాగే ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సకాలంలో పెట్టుబడి అందించి రైతులను ఆదుకోవాలని వారు కోరారు. ఇప్పటికే పంట పెట్టుబడి సహాయం (రైతు భరోసా పథకం) ఆలస్యం కావడంతో పూర్తిగా వ్యవసాయంపై ఆదారపడి జీవిస్తున్న ఈ మండలంలో రైతులు అప్పులపాలు అయ్యి వ్యవసాయం చేస్తున్నారని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు. అంతే కాకుండా కౌలు రైతులను గుర్తించి వారికి కూడా రైతు భరోసా అందించాలని వారు కోరారు. రైతు బందులో అనర్హులు లబ్ధిపొందుతున్నారనే ఆరోపణలపై ప్రభుత్వం, వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో గుర్తించాలని వారు కోరారు. ఏజెన్సీ మండలంలో అంతా వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తున్నారని ఎక్కువగా పోడు భూముల సాగుదారులే ఉన్నారని సన్నకారు రైతులు ఉన్న మండలంలో రైతు భరోసాపై ఐదెకరాలు, పది ఎకరాలు అనే ఆంక్షలు విధించకుండా అందరూ రైతులకు న్యాయం చేకూరేలా క్రితం మాదిరిగానే రైతు భరోసా పథకం వర్తింపజేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండాల ఎంపీపీ ముక్తి సత్యం, ఆళ్లపల్లి ఎంపీపీ కోంద్రు మంజుభార్గవి, ఏడీఏ తాతారావు, జిల్లా కో–సొసైటీ ఎడిటర్ సోమయ్య, డీసీసీబీ బ్యాంక్ మేనేజర్ నాగరాజు, ఏఈవో లెనిన్, బాలరాజు, సీఈవో రాంబాబు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మడత దంపతులను పరామర్శించిన ఎమ్మెల్యే కోరం



ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)– ఇల్లందు మాజీ మున్సిపల్ చైర్మన్ మడత రమ తల్లి బాలసాని సరోజ ఈనెల 22న మృతిచెందగా ఎమ్మెల్యే కోరం కనకయ్య వరంగల్ పట్టణంలోని వారి నివాస గృహానికి వెళ్లి మడత దంపతులను పరామర్శించారు. ఈ సందర్భంగా రమ కుటుంబ సభ్యులను అక్కున చేర్చుకొని వారికి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఉర్దూఘర్ నయీమ్ ఖురేషి ఆధ్వర్యంలో తెలంగాణ తొలి దశ ఉద్యమకారులకు సన్మానం





కొత్తగూడెంటౌన్ ,సూర్య (మేజర్ న్యూస్ )– ఉర్దూ ఘర్ తొలి దశ ఉద్యమకారులను రాష్ట్రా కాంగ్రెస్ మైనారిటీ నాయకులు ఉర్దూఘర్ అధ్యక్షులు నయీమ్ ఖురేషి ఘనంగా సన్మానించారు. 1969 తెలంగాణ తొలి ఉద్యమానికి బీజం వేసి ఉద్యమాన్ని పెద్ద ఎత్తున నడుపిన అ నాటి ఉద్యమకారుల్నిసత్కరించారు. ఈ సందర్భంగా నయీమ్ ఖురేషి మాట్లాడుతూ దేశానికి స్వతంత్రం 15 ఆగష్టు 1947 కు వచ్చి నప్పటికీ మన తెలంగాణ కు నిజాం సర్కార్ నుంచి విముక్తి 17 సెప్టెంబర్ 1948 లో రావడం జరిగిందని అనంతరం 1950 నవంబర్ ఒకటోనా ఆంధ్రా ప్రదేశ్ గ ఏర్పడిన తర్వాత తెలంగాణ చాలా నష్టపోవటం జరిగిందన్నారు. తొలి తెలంగాణ ఉద్యమం కేటీపీస్ పాల్వంచ లో 1968 జులై ఒకటోనా టి ఆర్ సి ద్వార 1400 ఉద్యోగాలున్న కేవలం తెలంగాణ వాళ్లకు 200 ఉద్యోగాలు కేటాయించి నప్పుడు కృష్ణ అనే కేటీపీస్ లో సాధారణ కార్మికుడు నిరాహార దీక్ష ద్వార ఉద్యమం నిర్వహించదని తొలత ఉద్యోగులు,విద్యార్థులు, మేధావులు, రాజకీయ నాయకులు ఉద్యమం కోన సాగించినప్పటికీ 2012 సకల జనుల సమ్మె ద్వార మన తెలంగాణ పోరాడి సాధించుకున్నమ్మన్నారు.ఉద్యమకారుల కోసం గత ప్రభుత్వం ఏది చేయలేదన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు పింఛను రూ 5 వేలు, ఇల్లు లేని వారికి ఇంటి స్థలము, ఆరోగ్యశ్రీ కార్డు, ఫ్రీ బస్సు పాస్, ఇంటికో ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో ఉర్దూఘర్ కార్యదర్శి మహమ్మద్ షరీఫ్, కోశాధికారి జావీద్ సతె, సీనియర్ కాంగ్రెస్ మైనారిటీ టౌన్ ప్రెసిడెంట్ మొహమ్మద్ జానీ పాషా,ఏ స్ జె మాజీ అధ్యక్షులు అమీర్ ఖాద్రి, బాబు జానీ,దుమ్ముడి నాగేశ్వర్ రావు, లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సీతారామ ప్రాజెక్టు కాలువ లిఫ్ట్ ఏర్పాటు చేయాలని జలదీక్ష

జూలూరుపాడు, సూర్య (మేజర్ న్యూస్)– సీతారామ ప్రాజెక్టు కాలువకు భూములిచ్చిన గుండెపుడి పంచాయతీ రైతులకు లిఫ్ట్ ఏర్పాటు చేయాలని రైతులు జలదీక్ష చేపట్టారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ప్రాజెక్టు కాలువలు తవ్వేందుకు ఈ ప్రాంత రైతులు ఎంతో విలువైన పంట భూములను ప్రభుత్వం అడిగిన వెంటనే ఇచ్చామని తెలిపారు. సీతారామ ప్రాజెక్టుకు భూములు ఇచ్చిన రైతుల పంట పొలాలకు కాలువ ద్వారా నీరు అందే పరిస్థితులు కనిపించడం లేదన్నారు. స్థానిక రైతుల పంట పొలాలకు నీళ్లు ఇవ్వకుండా వేరే ప్రాంతాలకు నీళ్ళను పంపించాలని ప్రభుత్వ అధికారులు ప్రతిపాదనలు ఏర్పాటు చేస్తున్నారని,స్థానిక రైతుల సమస్యలను ముఖ్యమంత్రి పరిగణంలోకి తీసుకుని గుండెపుడి రైతులకు కాలువ లిఫ్ట్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. పంట పండించే భూములకు నీళ్ళు ఇచ్చి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో రైతులు కొమ్మినేని కృష్ణమూర్తి, తూము కోటయ్య, గాదె నాగేశ్వరరావు, పొన్నెకంటి వెంకటేశ్వర్లు, గాదె సత్యనారాయణ,వేల్పుల గోపాలకృష్ణ,కంచర్ల శేఖర్,దుద్దుకూరి నరేష్, గాదె కృష్ణయ్య, వలమల సామేలు, దుద్దుకూరు శ్రీను, దొప్పా సత్యనారాయణ, మద్దెబోయిన నరసింహారావు, బాదావత్ రమేష్, నల్లమోతు కృష్ణయ్య, గాదె సురేష్, కళ్యాణపు నరేష్, గోగుల సత్యనారాయణ పాల్గొన్నారు.



సూర్య
సోమవారం 1, జులై 2024

## కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కళావతి పదవీ విరమణ



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లంకాసాగర్ నందు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ గా పనిచేసిన డి.కళావతి పదవీ విరమణ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు డాక్టర్ కిరణ్ సన్మానించి పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సౌమ్య , హెచ్ ఇ వో శ్రీనివాస్, హెచ్ ఎస్ ప్రకాష్ రావు, నాగేశ్వరరావు, పొట్టెమ్మ,నిర్మల కుమారి, ఆరోగ్య కార్యకర్తలు వరలక్ష్మి మంగతాయారు, ఇస్రాత్ బేగం, కుమారి, శాంతమ్మ, కుమారి కృష్ణకుమారి, కల్పన, త్రివేణి,నాగమణి,ఆశా కార్యకర్తలు యశోద కుమారి, అరుణ,విజయ, శ్రీదేవి, శాంతకుమారి, నాగలక్ష్మి, రజిని, తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలి

### ఎస్ జిపిఏటి డిమాండ్




**ఖమ్మం, (సూర్య బ్యూరో):** అపరిష్కృతంగా ఉన్న పెన్షనర్ల సమస్యలను సత్వరం పరిష్కరించాలని స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ (ఎస్ జిపిఏటీ) రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఎస్ జిపిఏటి ఖమ్మంజిల్లా కార్యవర్గ సమావేశం ఆదివారం నగరంలోని రోటరీ నగర్ ఉన్నత పాఠశాలలో జరిగింది. జిల్లా అధ్యక్షులు పరిశ పుల్లయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు చెల్లించాల్సి ఉన్న నాలుగు విడతల డిఆర్ ను తక్షణమే చెల్లించాలని పెన్షనర్లకు నగదు రహిత, వైద్యం అమలుకు సత్వర చర్యలు తీసుకోవాలని పెన్షనర్ల కమ్యూటేషన్ రికవరిని 15 సంవత్సరాల నుంచి 12 సంవత్సరాలకు కుదించాలని సమావేశం కోరుతూ తీర్మానించింది. జూలై 2023 నుండి పిఆర్సి అమలు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని ఐఆర్ ను 20 శాతానికి పెంచి వర్తింపజేయాలని 398 వేతనంతో నియమించబడ్డ ఉపాధ్యాయులకు నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని ఇటీవల ఉద్యోగ విరమణ చేసిన పెన్షనర్లకు గ్రాట్యూటీ, కమ్యూటేషన్ తదితర బకాయిలను సత్వరం చెల్లించాలని ప్రభుత్వం ఈ విషయంలో తక్షణం నిర్ణయం తీసుకోవాలని సమావేశం డిమాండ్ చేసింది. పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం జేఏసి పిలుపు మేరకు జూలై 15 జిల్లా కలెక్టరేట్ ఎదుట జరిగే ఆందోళనను జయప్రదం చేయాలని సమావేశం పెన్షనర్లకు పిలుపునిచ్చింది. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి కన్నెకంటి కృష్ణమూర్తి, పెదమళ్ల సత్యనారాయణ, కొలికొండ శరత్బాబు, ఎండి అబ్దుల్ జబ్బార్, వి. లక్ష్మి, గుబ్బల వెంకటేశ్వరరావు, గుర్రాల శ్రీనివాసరావు,తదితరులు పాల్గొన్నారు.

## అతుల్ కుమార్ అంజన్‌కు సిపిఐ నివాళి



**ఖమ్మం, (సూర్య బ్యూరో):** భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు అతుల్ కుమార్ అంజన్ కు సిపిఐ రాష్ట్ర సమితి సమావేశాల సందర్భంగా ఘనంగా నివాళు లర్పించారు. అతుల్ కుమార్ అంజన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యునిగా అఖిల భారత రైతు సంఘం జాతీయ అధ్యక్షునిగా పని చేసిన అంజన్ కుమార్ ఇటీవల మరణించిన విషయం విధితమే. ఈ సందర్భంగా సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ మాట్లాడుతూ విద్యార్థి, యువజన ఉద్యమాల నుంచి అతుల్ కుమార్ అంజన్ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తూ వచ్చారన్నారు. అంజన్ కుమార్ నిబద్ధత గల కమ్యూనిస్టు అని రైతాంగ సమస్యలపై అవగాహన కలిగిన అంజన్ రైతాంగ సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేకంగా కృషి చేశారని ఆయన సేవలు మరువ లేనివని, మరపురానివని నారాయణ తెలిపారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ జాతీయ కార్యదర్శి అజీజ్ పాషా, కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి, రాష్ట్రకార్యదర్శి కూనంనేని సాంబశివరావు. సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పర్ష పద్మ, బాగం హేమంతరావు, సిపిఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి ధ్యేయంగా అడుగులు : డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క





**చింతకాని సూర్య మేజర్ న్యూస్** : ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ఎజెండా అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ,ఆర్థిక ,విద్యుత్ శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం మండల పరిధిలోని గాంధీ నగర్ వద్ద కోటి 75 లక్షల వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు అభయ హస్తం కార్యక్రమంలో భాగంగా ఇచ్చిన హామీలను విధిగా అమలు చేస్తామని స్పష్టం చేశారు. ఆగస్టు 15 లోపే వ్యవసాయ రుణాలు మాఫీ చేసి అన్నదాతల రుణం తీర్చుకుంటామని తెలియజేశారు. మధిర నియోజకవర్గం లో అభివృద్ధి సంక్షేమ, పథకాలను అమలు చేసి ఓట్లు వేసి గెలిపించిన మధిర ప్రజల రుణం తీర్చుకొని వారి అభివృద్ధికి పాటుపడతానన్నారు. గ్రామాల సమగ్ర అభివృద్ధికై కాంగ్రెస్ ప్రభుత్వం అధిక నిధులు కేటాయించి పనిచేస్తున్నామని, మధిర ప్రజల ఆతరాభిమానం వెలకట్టలేని కొనియాడారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేసి, ప్రతి కుటుంబానికి పెద్దన్నల ఉంటానని మధిర నియోజకవర్గ ప్రజలకు హామీ ఇచ్చారు. మహిళలకు ఇందిరా డైరీ ద్వారా త్వరలోనే పాడి గేదెలను అందిస్తామన్నారు. అంతకుముందు శంకుస్థాపన కార్యక్రమానికి గాంధీనగర్ వచ్చిన భట్టి విక్రమార్క మహిళలు, గాంధీనగర్, బొప్పారం గ్రామ ప్రజలు నాయకులు స్వాగతం పలికారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, పార్టీ మండల అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు, మాజీ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు మడుపల్లి భాస్కర్, కూరపాటి కిషోర్, కన్నెబోయిన గోపి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బందెల నాగార్జున, బిసి సెల్ మండల అధ్యక్షుడు చట్టు వెంకటేశ్వర్లు, నాయకులు ఇనుకుళ్ళ నాగసూరారెడ్డి, కూరపాటి రాము, ఎంపీటీసీ ఓర్సు వీరభద్రం, వంగూరి రమేష్, సుబ్బయ్య షేక్ ఆదం సాహెబ్ , బొప్పారం మాజీ సర్పంచ్ గౌస్యబి, గ్రామ శాఖ అధ్యక్షుడు అలీమ్ తదితరులు పాల్గొన్నారు.హొ

## పలు కార్యక్రమాల్లో పాల్గొన్న తుమ్మల



**సూర్య ప్రతినిధి ఖమ్మం :** లారీ ఓనర్ అసోసియేషన్ అధ్యక్షుడు దొంతరబోయిన భద్రం అమ్మ దొంతరబోయిన తిరుపతమ్మ ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని ఆదివారం వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలియజేశారు మాజీ కార్పొరేటర్ నీలం జయమ్మ కృష్ణ దంపతుల మనవరాలు, మనవడు బృంద,గమన్ ల నూతన వస్త్ర అలంకరణ కార్యక్రమానికి హాజరై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు చిన్నారులకు ఆశీస్సులు అందజేశారు పాల్గొన్న ముఖ్య నాయకులు... నగర మేయర్ పునకొల్లు నీరజ కార్పోరేటర్ కమర్తపు మురళి, ముదిగొండ సహకార పరపతి సంఘం అధ్యక్షులు తుపాకుల ఎలగొండ స్వామి,కొప్పెర ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



## పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థుల ఎన్నికల ఖర్చుల వివరాలు అందజేయాలి




**ఖమ్మం, (సూర్య బ్యూరో):** ఇటీవలి పార్లమెంట్ సాధారణ ఎన్నికలు-2024 లో ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి పోటీ చేసిన అభ్యర్థులు తుది అకౌంట్స్‌ను వ్యయ పరిశీలకులకు అందజేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. ఆదివారం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎన్నికల అధికారి, పార్లమెంట్ సాధారణ ఎన్నికల వ్యయ పరిశీలకులు అరుణ్ ప్రసాత్ కృష్ణస్వామి, శంకర నంద్ మిశ్రా లతో కలిసి, ఖమ్మం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి పోటీ చేసిన అభ్యర్థుల ఎన్నికల ఖర్చుపై వివిధ పార్టీల అభ్యర్థులు, ఏజెంట్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియలో చివరి అడుగు ఉందని, ఎన్నికల్లో పోటీ చేసిన ప్రతి అభ్యర్థి వ్యయ ఖర్చుకు సంబంధించి తుది అకౌంట్స్‌ను వ్యయ పరిశీలకులకు సమర్పించాల్సి ఉందన్నారు. అభ్యర్థి వ్యయ ఖర్చుకు సంబంధించి రికన్ సైల్ చేసి, ధృవీకరణకు గాను వ్యయ పరిశీలకులు జిల్లాకు వచ్చారని, వ్యయానికి సంబంధించి అన్ని ధృవీకరణలు, నివేదికలను వెంటనే సమర్పించాలన్నారు. షెడ్యూల్ 1 నుండి 11 లో అభ్యర్థి ఎన్నికల ఖర్చు వివరాలు సమర్పించాలన్నారు. పార్ట్ %×% నుండి పార్ట్ %×××% సమర్పించాలన్నారు. అఫిడవిట్, 20 వేలకు మించకుండా జరిగిన నగదు లావాదేవీలు, బ్యాంకు ఖాతా నివేదిక సమర్పించాలన్నారు. అందరు అభ్యర్థులు అకౌంట్స్ పరిశీలన పూర్తి చేసుకోవాలని, ఏవైనా సందేహాలు ఉంటే నివత్తి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, బిడిఆర్డీవో సన్యాసయ్య, డిసిఓ ఖుర్షీద్, ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ పోటీ అభ్యర్థులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# ఆర్ఎంపీలు పీఎంపీలపై దాడులు ఆపాలి

**గ్రామీణ వైద్యులకు సిఐటియు అండగా ఉంటుంది**



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** ఆర్ఎంపిలకు పిఎంపీలకు అండగా సీఐటీయూ ఉంటుందని సిఐటియు నాయకులు విటల్ అన్నారు. ఆర్ఎంపీలు, పీఎంపీ లపై దాడులు ఆపకపోతే ఐక్య ఉద్యమాలు నిర్వహిస్తామని ఆర్ఎంపీడబ్ల్యూఏ జిల్లా అధ్యక్షులు కార్యదర్శులు హెచ్చరించారు. మండల కేంద్రంలో ని సీఐటీయూ కార్యలయంలో ఆదివారం కల్లూరు పెనుబల్లి వేంసూరు మండలాల ముఖ్య నాయకులతో పెనుబల్లి వేంసూరు మండలాద్యక్షుడు యం రమేష్ క్రిష్ణమోహన్ అద్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ మారుమూల ప్రాంతాల్లో ప్రజల ప్రాణాలను కంటికి రెప్పలా కాపాడుతున్న ఆర్ఎంపిల సమస్యలు పరిష్కరం కోసం సీఐటీయూ పోరాడుతుందన్నారు. గ్రామాల్లో ప్రభుత్వ వైద్య వ్యవస్థ ఏమాత్రం బాగోలేదని ప్రజలకు ప్రత్యామ్నాయం మార్గాలు చూపకుండా ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే గ్రామీణ వైద్యులను నిర్మిలించాలి అనుకోవడం సరియైందకాదన్నారు. ఆశాలు అంగన్వాడీలు పంచాయతీ కార్మికుల ఇతరత అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు యూనియన్ లు ఉన్నప్పుడు గ్రామీణ వైద్యులకు కూడా యూనియన్ ఉండాలన్నారు. ప్రభుత్వం శిక్షణ ఇచ్చి ప్రభుత్వ వైద్య రంగంలో ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. గ్రామీణ వైద్యాసంఘాలన్నీ ఏకతాటిపైకి వస్తే ధైర్యంగా ఎటువంటి సమస్యనైనా ధైర్యంగా ఎదుర్కోవచ్చునని తెలిపారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎన్ఎంసి టిఎస్ఎంఎసి లు సంయుక్తంగా గ్రామీణ వైద్యులపై చేస్తున్న దాడులను ఆపకపోతే రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ వైద్య లంతా కలిసి ఐక్య ఉద్యమాలు చేపడతామని ఆర్ఎంపిడబ్ల్యూఏ జిల్లా అద్యాక్షార్యదర్శులు బొమ్మినేని కొండలరావు బోయినపల్లి శ్రీనివాస్ రావు లు అన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బ్రూణహత్యలు అబార్షన్ లు లాంటి తప్పుడు వ్యవహారాలకు మనమంతా దూరంగా ఉండాలని సూచించారు. ప్రాథమిక చికిత్స మాత్రమే చేయాలని ఎమర్జెన్సీ కేసులు ఉంటే ఖమ్మం హైయ్యర్ సెంటర్ లకు రిఫర్ చేయాలన్నారు. ఎన్ఎంసి టిఎస్ఎంఎసి లు క్లినిక్ లపై దాడులు చేయడం దురదృష్టకరమని తమకు ప్రజల మద్దతు ఉందన్నారు. ఈకార్యక్రమంలో ఆర్ఎంపిడబ్ల్యూఏ జిల్లా కమిటీ సభ్యులు షేక్ నాగుల్ మీరా మల్లు మురహరి కాంతారావు కనకరావు లక్ష్మయ్య సురేష్ రమేష్ రాములు వెంకటేశ్వర్లు వ్యకాస జిల్లా తిరపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ కప్ విజేత భారత్ జట్టుకు కీసర అభినందనలు

**ప్రపంచ కప్ విజేత భారత జట్టుకు పేరువంచ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కీసర మోహన్ రెడ్డి అభినందనలు**



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ జూన్ 30 :** టి క్రికెట్ ప్రపంచ కప్ ఫైనల్లో భారత్ ఘన విజయం సాధించడం పట్ల , మండల పరిధి పేరువంచ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కీసర మోహన్ రెడ్డి మోహన్ రెడ్డి వారికి హర్షం వ్యక్తం చేస్తూ, ఈ ప్రపంచ కప్ సాధించిన ప్రతీ క్రికెట్ క్రీడాకారునికి పేరువంచ గ్రామం తరపున ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ అవకాశం 17 ఏళ్ల నిరీక్షణ తర్వాత టి20 వరల్డ్ కప్ లో భారత్ విజయం తనకు , తనతో పాటు ప్రతీ భారతీయుడకు ఎంతో ఊరటను కలిగించిందని ఆయన తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కెప్టెన్ రోహిత్ బృందానికి కీసర మోహన్ రెడ్డి శుభాబి వందనాలు తెలిపారు. టీమిండియా ప్రపంచ కప్ విజయం పట్ల దేశ ప్రజలకు క్రికెట్ అభిమానులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ విజయం ఎప్పుడు భవిష్యత్తు క్రీడాకారులను మరింత ప్రోత్సహించడానికి ఉపయోగపడుతుందని కీసర ఆకాంక్షించారు.

# నిర్మల ను సత్కరించిన బొడ్డు బాబురావు



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):** నేలకొండపల్లి మండల పరిధిలోని పైనంపల్లి గ్రామమునకు చెందిన ఉత్తమ సామాజిక సేవ అవార్డు గ్రహీత బొడ్డు బాబురావు ఆదివారం నాడు ప్రముఖ గేయ రచయిత, గాయకురాలు ఏనుగు నిర్మల అలియాస్ అరుణోదయ నిర్మల ను మర్యాదపూర్వకంగా ఆమె నివాసం ఖమ్మంలో కలిసినారు. ఈ సందర్భంగా ఆమె గానం చేసిన ఉద్యమ గీతాలపై చర్చించి అభినందించారు.ఈ సందర్భంగా శాలువాతో ఆమెను ఘనంగా సత్కరించి పుష్పగుచ్చాన్ని అందజేశారు. ఈ కార్యక్రమం లో బాబురావు తో పాటు మారేపల్లి చంద్రపాల్, మంద అరవింద్ పాల్గొన్నారు

# వన మహోత్సవాన్ని జయప్రదం చేయండి





సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్

**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవాన్ని స్వచ్ఛంద సంస్థలు పాల్గొని విజయవంతం చేయాలని సీనియర్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు,ఆషా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డా. మట్టా దయానంద్ విజయ్ పిలుపునిచ్చారు.ఆదివారం కళాభారతిలో జరిగిన లయన్స్ క్లబ్ సమావేశంలో ఆయన విశిష్ట అతిధిగా పాల్గొని మాట్లాడుతూ అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న లయన్స్ క్లబ్‌కు తాము అండగా ఉండి సహకరిస్తామన్నారు. సత్తుపల్లిలో లయన్స్ అందిస్తున్న సేవలను అభినందించారు.సమాజ సేవలో తమ కుటుంబం నిరంతరం పాల్గొంటున్నామని అన్నారు.చైతన్య మహిళా మండలి సంస్థ ద్వారా తన తల్లి డాక్టర్ మట్టా ఆరోగ్యమ్మ,ఆషా స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా తమ భార్యా భర్తలుగా అందించిన విశేష సేవలను ఈ సందర్భంగా అయన గుర్తు చేసుకున్నారు.జులై మూడున జరిగే వనమహోత్సవంలో లయన్స్ తో పాటు అన్నీ స్వచ్ఛంద సంస్థలు పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఇటీవలి కాలంలో వాతావరణ కాలుష్యం పెరిగిందని దీన్ని అదుపు చేయడానికి సింగరేణి సంస్థ పని చేసే విధంగా తాను,శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కృషి చేస్తున్నట్లు వివరించారు.

# సమాజ సేవలో సత్తుపల్లి లయన్స్ క్లబ్ ముందంజ

**వీల్స్ ఆన్ మీల్స్ ద్వారా 220 రోజుల నుండి అహారం పంపిణీ**

**112 మంది నేత్రాలను సేకరించి 200మందికి కంటిచూపు**



**సూర్య ప్రతినిధి /సత్తుపల్లి మేజర్ న్యూస్ :** ప్రపంచ వ్యాప్తంగా విస్తృత సేవలందిస్తున్న లయన్స్ క్లబ్, సత్తుపల్లి కేంద్రంగా విస్తృతమైన సమాజ సేవలను అందిస్తుందని లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ సి.హెచ్.శివ ప్రసాద్,రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డా.మట్టా దయానంద్ విజయ్ కుమార్ లు అన్నారు.ఆదివారం స్థానిక కళాభారతిలో దొడ్డా కృష్ణయ్య అధ్యక్షతన జరిగిన 31వ చార్టర్ నైట్ వేడుకలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డా.మట్టా దయానంద్ విజయ్ కుమార్ ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లా లోనే ప్రతిష్టాత్మకంగా మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమం ద్వారా 220రోజులపాటు సత్తుపల్లిలోని పేద వర్గాలకు ఉచిత అల్పాహారం అందించారని కొనియాడారు.అదేవిధంగా సంవత్సరం కాల వ్యవధిలో 112 మంది మృతుల నుండి నేత్రాలను సేకరించి , 200 మందికి అమర్చి చూపు ప్రసాదించడంలో పెనుగొండ రమేష్ విశేష సేవలందించారన్నారు.లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ సి.హెచ్.శివ ప్రసాద్,ఇన్స్టాలేషన్ ఆఫీసర్ , లయన్స్ క్లబ్ పిడిజి.కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సేవలను విస్తృత పరుస్తున్నట్లు తెలిపారు. గత సంవత్సర కాలంగా సేవలందించిన లయన్స్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన, ఆర్థిక కార్యదర్శులు దొడ్డా కృష్ణయ్య, పెనుగొండ రమేష్, గుండు శ్రీనివాసరావులను సత్కరించారు. ప్రజలకు అందుబాటులో ఆక్సిజన్ కాన్సన్ట్రేటర్ లయన్స్ క్లబ్ సత్తుపల్లి సంస్థద్వారా రూ.లక్ష విలువైన ఆక్సిజన్ కాన్సన్ట్రేటర్ ను సత్తుపల్లి ప్రజలకు అందుబాటులో ఉంచినట్లు లయన్స్ క్లబ్ నిర్వాహకులు తెలిపారు.నామ మాత్రపు రుసుముతో సామాన్యులకు అత్యవసర వైద్య సేవల నిమిత్తం అందుబాటు ధరలో దీని సేవలు అందుబాటులో ఉంటాయన్నారు.

**లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం**

2024-25 సంవత్సరానికి గాను నూతన కమిటీని ఎన్నుకొన్నారు. అధ్యక్ష, ప్రధాన, ఆర్థిక కార్యదర్శులుగా పెనుగొండ రమేష్, దాసరి ఉమా మహేశ్వర రెడ్డి, సింగరేణి రవి ఎన్నిక కాగా వీరిని సత్కరించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ బాధ్యులు కొత్తూరు ప్రభాకరరావు, దారా కృష్ణారావు, గంద్ర సోమిరెడ్డి, కొటారు చలపతిరావు, మందపాటి ప్రభాకరరెడ్డి, తోట రమేష్ బాబు,కొత్తూరు సత్య నారాయణ,జంగా సత్యనారాయణ, వెల్ది జగన్మోహనరావు. దారా సరస్వతి,దొడ్డా రమ,గంద్ర జయ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఉద్యోగి కి పదవీ విరమణ సర్వసాధారణం

**టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి**





**ఎర్రుపాలెం,సూర్య మేజర్ న్యూస్:-** చొప్పకట్లపాలెం ప్రాథమికోన్నత పాఠశాల లో పనిచేస్తున్న బండారుపల్లి రాజారావు రిటైర్మెంట్ సన్మాన కార్యక్రమాన్ని ఆ పాఠశాల సహ ఉపాధ్యాయులు యన్. వెంకటేశ్వరవు అధ్యక్షతన ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీఎస్.యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి హాజరై మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి పదవి విరమణ సర్వ సాధారణం అని, రాజారావు 23 సంవత్సరాలు పైగా ఉపాధ్యాయ వృత్తిలో నిబద్ధతగా పనిచేసి ఎందరో విద్యార్థినీ, విద్యార్థులను ఉన్నత స్థానానికి ఎదగడానికి కృషి చేశారని అన్నారు. అలాగే ఉపాధ్యాయ సమస్యలపై వివిధ సందర్భాల్లో జరిగిన పోరాటాల్లో చురుకుగా పాల్గొని ఉపాధ్యాయులు చైతన్యాన్ని నింపారు. వారి సేవలు భవిష్యత్తులో మరింతగా ఉపయోగపడాలని పేదల జీవితాల్లో వెలుగు నివ్వాలని కష్టజీవులకు అండగా ఉండాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో నానాటికి పిల్లల సంఖ్య తగ్గిపోతుంది అని తెలిపారు. భవిష్యత్తులో ఇదే కొనసాగితే ప్రభుత్వ పాఠశాలలు ఎక్కువ ప్రాంతాల్లో కనుమరుగే పరిస్థితి వస్తుంది. అందుకోసం వెంటనే ప్రభుత్వ పాఠశాలలో కేజీ తరగతులు ఈ విద్యా సంవత్సరంలోనే ప్రారంభించాలని కోరారు. స్కావెంజర్లను ప్రభుత్వం నియమించాలని ఆయన కోరారు. ప్రమోషన్స్, బదిలీలపై వెళ్లిన పోస్టులో తక్షణమే ఉపాధ్యాయులు నియమించి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల భవిష్యత్తుని చక్కదిద్దాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ ప్రభాకర్, జిల్లా అధ్యక్షులు నాగమల్లేశ్వరరావు, జిల్లా కార్యదర్శి నాగూర్, మండల అధ్యక్ష కార్యదర్శులు అనుముల కోటేశ్వరరావు, బండారు నాగరాజు మండల ఉపాధ్యక్షులు కంచర్ల శ్రీనివాసరావు కోశాధికారి లంకా నాగేశ్వరరావు మండల కమిటీ సభ్యులు రాజేష్, మహేంద్ర, కుమార్ సురేష్ ,నీలం అజయ్ కుమార్, సైదారావు మధిర మండల అధ్యక్షుడు కార్యదర్శి వినోద్ రావు, వీరయ్య విశ్రాంత ఉపాధ్యాయులు ఆంజనేయులు, మీరాఖాన్, సాంబయ్య, హెచ్ ఎస్ శర్మ మాజీ జిల్లా కార్యదర్శి లక్ష్మణరావు, కస్తూరిబాయి రాజారావు గారి కుటుంబ సభ్యులు రామారావు, రమణయ్య, కోటేశ్వరరావు, కృష్ణారావు, మణికుమార్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# గప్ చుప్

## మండలంలో మొలకెత్తని నకిలీ పత్తి విత్తనాలు

## సైలెంట్‌గా సెటిల్మెంట్

## ఎవరి వాటాలు ఎంతెంత?

## లీక్ చేయొద్దని హుకుం జారి చేసింది ఎవరు?

## ఎక్కడ దొంగలు అక్కడనే

**తల్లాడ సూర్య మేజర్ న్యూస్: దాగుడుమూతల దండాకోర్.. పిల్లి వచ్చే ఎలుక జాగ్రత్త,ఎక్కడి దొంగలు అక్కడనే గప్చుప్ సాంబార్ బుడ్డి అని చిన్నప్పుడు ఆడిన ఆటలు మాదిరిగానే నేడు మండలంలో మొలకెత్తిని నకిలీ విత్తన కంపెనీ యజమానులు, విక్రయించిన షాప్ యజమానులు రైతులతో కలిసి వారిని మభ్యపెట్టి గుట్టు చప్పుడు కాకుండా సైలెంట్ గా సెటిల్మెంట్ చేసుకుంటున్నారు అనే వార్తలు ఆ నోట ఈ నోట పాకి చాప కింద నీరులా పాకి మండలం అంతా విస్తరించింది. వివరాల్లోకెళ్తే మండల పరిధిలోని కొంతమంది రైతులు పత్తి విత్తనాలను ఏన్కూరు మండలంలోని జూలూరుపాడులోని ఓ షాపు యజమాని వద్ద నుంచి 32 ప్యాకెట్ల పత్తి విత్తనాలను తీసుకువచ్చి విత్తగా మొలక రాకపోవడంతో రైతులు లబోదిబోమంటూ తరుణము దాటిపోతుందని భయపడి విత్తన షాప్ యజమానికి తెలియజేయగా గుట్టుచప్పుడు కాకుండా సెటిల్మెంట్ చేసుకొని నష్టపోయిన 32 పత్తి బ్యాగులను ఇచ్చి పంపించాడని విశ్వసనీయ సమాచారం.**

అంతే కాకుండా ఈ విషయాన్ని రెండో కంటికి తెలియకుండా జాగ్రత్త పడాలని హుకుం జారి చేసినట్టుగా సమాచారం. అయినా ఈ విషయం ఆ నోట ఈ నోటపాకి చాప కింద నీరుల మండలం అంత విస్తరించింది. మండలంలో ఈ నకిలీ విత్తనాల రగడ ఇలా నడుస్తున్న సంబంధిత శాఖ అధికారులకు సమాచారం అందలేదా లేక అందిన అందనట్లు వ్యవహరిస్తున్నారా? రాష్ట్ర స్థాయి ప్రభుత్వ పెద్దలు, అధికారులు నకిలీ విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం, పీడి యాక్ట్ నమోదు చేస్తామని భారీ స్థాయి స్టేట్మెంట్లు పేపర్ కే పరిమితమా? లేక ఈ విషయం బయటికి పొక్కితే తమకు తమ విధులకు ఎటువంటి త లె త్తు తా యే ం వె ా న ని పర్యవేక్షించాల్సిన క్రింది స్థాయి అధికారులే రైతులకు కంపెనీ యజమానులకు మధ్య వర్తిత్వం చేస్తున్నారా అనే అనుమానం కలుగుతుందని కొంతమంది రైతులు వాపోతున్నారు. ఒకవేళ నిజంగానే సంబంధిత శాఖ అ ది, కా ర ు ల క ు తెలియకపోయినా విషయం తెలియజేద్దా మంటే గతంలో కుర్నవల్లిలో ఓ రైతు తన ఆర్థిక స్వార్థం కోసం కొంతమంది రైతులను మభ్యపెట్టి ఆంధ్ర ప్రాంతం నుంచి ఎటువంటి బిల్లులు లేకుండా ఒక డీసీఎం నిండుగా విత్తనాల వడ్లను తీసుకో వస్తున్నాడు రైతులకు అవగాహన కల్పించండి అని సమాచారం అందిస్తే అదే విషయాన్ని ఆ రైతుకి నీ మీద ఈలా ఫిర్యాదు చేశారని సమాచారం అందించి లబ్ధి పొందాడని ఆరోపణలు బయటికి పోకటంతో చిలికి చిలికి గాలి వానగా మారడంతో నకిలీ విత్తనాల విషయంలో ఏమి జరిగినా రైతులు సంబంధించిన శాఖ అధికారులకు సమాచారం అందించడం లో వెనకడుగు వేసి సంబంధిత కంపెనీ వాళ్ళతోనే సెటిల్మెంట్ చే స ు క ు ం ట ు న్నా ర ని సమాచారం.ఏదేమైనా మండలంలో ప్రతి సీజన్ కు నకిలీ విత్తనాల విషయమై గొడవ జరుగుతూనే ఉంది. కనీసం జిల్లా అధికారులైన దృష్టి సారించి నకిలీ విత్తనాలపై లోతుగా విచారణ జరిపి, రైతులను చైతన్య పరిచి వాస్తవాలను బయటకు తీయాలని, సైలెంట్ సెటిల్మెంట్ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని మండల ( ప ్ ర జ ల ు కోరుతున్నారు.



# ప్రతి రూపాయి రైతుకు చేరాలన్నదే ప్రభుత్వ లక్ష్యం







**ధరణి పోర్టల్తో గత ప్రభుత్వం దోపిడీ**

**నిజమైన రైతులకు రైతుబంధు అందించాలి**

**కౌలు రైతులను కూడా ప్రభుత్వం ఆదుకోవాలి**

**త్వరలో పెనుపల్లికి సీతారామ జలాలు**

**రైతు సమావేశంలో మాజీ డిసిజిబి చైర్మన్ మువ్వ**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్క పేద రైతుకు రైతుబంధు కచ్చితంగా అందాలని డిసిసిబి మాజీ చైర్మన్ మువ్వా విజయ్ బాబు అన్నారు. గత ప్రభుత్వంలో కొందరు భూములు లేకున్నా పాసు పుస్తకాలను సృష్టించి కొందరు రైతుబంధు ద్వారా లబ్ధి పొందారని అటువంటి వారికి రైతుబంధు అందకుండా నిజమైన రైతులకు రైతుబంధు లబ్ధి చేకూరే విధంగా చర్యలు తీసుకోవాలని మువ్వా విజయ్ బాబు అధికారులను ఆదేశించారు. పెనుబల్లి రైతు వేదికలో ఆదివారం పెనుబల్లి ప్రాథమిక వ్యవసాయ సంఘం ఆధ్వర్యంలో ఏఒ ప్రసాద్ రాజు నేతృత్వంలో పెనుబల్లి సొసైటీ డైరెక్టర్ రాధా క్రిష్ణ అధ్యక్షతన రైతులతో ప్రత్యేక మహాజన సభ సమావేశం నిర్వహించారు. రైతు బంధు పై రైతుల అభిప్రాయాలను, సూచనలను జాయింట్ రిజిస్టార్ ఆఫ్ కోపరేటివ్ పాస్యా నాయక్ స్వీకరించారు. రైతుబంధు అమలుపై రైతులు తమ అభిప్రాయాలను సూచనలను తెలియజేశారు. పంట పండిస్తూ పాస్ పుస్తకాలు లేని భూములకు పాస్ పుస్తకాలు మంజూరు చేసి రైతుబంధు అమలు చేయాలని పలువురు రైతులు కోరారు. మరికొందరు ఎరువులు సబ్సిడీ ద్వారా అందించి ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు మాజీ డిసిసిబి చైర్మన్ మువ్వా విజయ్ బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రైతు భరోసా కింద గత ప్రభుత్వం కంటే పెంచి ఇస్తామని హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు. ప్రభుత్వం ఇచ్చే ప్రతి రూపాయి రైతుకు చేరాలన్నది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమన్నారు. గత ప్రభుత్వం అధిక అప్పులు భారం మోపి ఖజానాను కొల్లగొట్టిందని విమర్శించారు. ఇచ్చిన మాట ప్రకారంరేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆగస్టు 15 లోపు రెండు లక్షల లోపు రుణమున్న ప్రతి రైతుకు రుణమాఫీ జరుగుతుందని తెలిపారు. ఆగస్టు 15 లోపే సీఎం రేవంత్ రెడ్డి రూ. 1.50లక్షలు రుణమాఫీ ఇస్తారని అభిప్రాయపడ్డాడు. ప్రతి రైతుకు రుణమాఫీ జరిగేలా శాయశక్తుల కృషి చేస్తానని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో పేద రైతులకు అన్యాయం జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వంలో కష్టాల్లో ఉన్న రైతంగానికి సహాయం అందుతుందని అన్నారు. పది ఎకరాల లోపు ఉన్న రైతుకు రైతుబంధు అమలు చేయాలని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అనర్హులకు రైతుబంధు అందకుండా నిజమైన రైతులకు అందాలని అధికారులని ఆయన ఆదేశించారు. అలాగే కౌలు రైతులను కూడా ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. కౌలు రైతులకు కూడా రైతు బంధు అందాలని ఎరువుల సబ్సిడీ రూపంలో అందించే మార్గం చూడాలని అధికారులకు సూచించారు. వ్యవసాయం చేసే రైతుకు మాత్రమే రైతుబంధు వర్తించేలా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.

**పెనుబల్లి మండలానికి సీతారామ జలాలు**

సీతారామ ప్రాజెక్టుని యుద్ధ ప్రాతిపదికన ముగ్గురు మంత్రులు బట్టి, పొంగులేటి, తుమ్మల పూర్తి చేశారని పెనుబల్లి మండలానికి సెప్టెంబర్ నెల కల్లా నీరు అందుతుందని అన్నారు. డిసిఒ థాస్య నాయక్ మాట్లాడుతూ రైతుల అభిప్రాయాలను సూచనలను నివేదిక ద్వారా పై అధికారులకు పంపించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో ప్రసాద్ రాజు, రవికుమార్, అఖిల, జడ్పీటిసి చెక్కిలాల మోహన్రావు, చీకటి రామారావు, బొర్రా వెంకటేశ్వర్లు, పంది వెంకటేశ్వరరావు, పొట్లపల్లి వెంకటేశ్వరరావు, బొర్రా కోటేశ్వరావు, చీకటి నరసింహారావు, బాపిరెడ్డి, ఆచంటి శ్రీను,బన్నే వెంకటేశ్వర్లు, గోగినేని రమేష్, మండల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# తొలకరి కురిసే.. రైతన్న మురిసే.. వరిపంటల సాగుకు సిద్ధమవుతున్న రైతులు



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :** మరో రెండు రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా విస్తారం వర్షాలు కురుస్తామని వాతావరణ శాఖ పేర్కొనడంతో తి ర ు మ ల ా య ప ా లె ం మండల పరిధిలోని రైతులు రెట్టింపు ఉత్సాహంతో వానాకాలం సాగుకు సన్నద్ధమవుతున్నారు.రెండు రోజులుగా విస్తృతంగా కురుస్తున్న వర్షాలతో వ్యవసాయ పనులు జోరందుకున్నాయి. మొన్నటి వరకు వర్షాలు లేక దిగాలు పడిన రైతులు.. రెండు రోజులుగా దంచికొట్టిన వానతో ఉత్సాహంతో పొలాల్లోకి దిగారు. ప్రస్తుతం పడుతున్న, చిరుజల్లులకు పంటల సాగుకు సిద్ధమవుతున్నారు రైతులు, నాన్ ఆయకట్టు ప్రాంతంలో కొంత మంది రైతులు దీర్ఘకాలిక వరి రకాలను నారుమడులు పోస్తున్నారు. మూడు నాలుగు రోజులుగా అక్కడక్కడ చిరుజల్లులు కురుస్తుండడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.రాష్ట్ర వ్యాప్తంగా విస్తారం వర్షాలు కురుస్తామని వాతావరణ శాఖ పేర్కొనడంతో రైతులు రెట్టింపు ఉత్సాహంతో వానాకాలం సాగుకు సన్నద్ధమవుతున్నారు. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో రైతులు పత్తి విత్తనాలు విత్తారు. మరికొన్ని చోట్ల విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసి సిద్ధంగా ఉంచుకున్నారు.

# యువకుడికి ఆర్థిక సహాయం చేసిన యువ సేవా సమితి



**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్ :** ఊపిరితిత్తుల సమస్యతో బాదపడుతున్న యువకుడికి సత్తుపల్లి యువ సేవా సమితి ఆద్వర్యంలో సేకరించిన రూ. 12 వేలను యువకుడి తల్లిదండ్రులకు ఆదివారం సమితి సభ్యులు అందజేశారు.పట్టణంలోని అంబేద్కర్ నగర్ కు చెందిన ఎర్ర వంశీ అనే యువకుడు ఊపిరితిత్తుల సమస్యతో బాదపడుతూ ఆర్థిక స్థోమత సహకరించకపోవటంతో యువసేవ సమితిని సంప్రదించగా , దాతల సహకారంతో సేకరించిన మొత్తాన్ని తల్లిదండ్రులకు అందించారు.ఈ కార్యక్రమంలో యువ సేవ సమితి డైరెక్టర్ దుగ్గిరాలపాటి నరేష్ కుమార్ నాయుడు,తన్నీరు మురళి,యువ సేవ సమితి కిష్టారం అధ్యక్షులు తీగవరపు కేశవరెడ్డి, యువ సేవ సమితి కిష్టారం ప్రధాన కార్యదర్శి ఉబ్బన దుర్గాప్రసాద్, యువ సేవ సమితి సభ్యులు అయినపూడి సాయికుమార్, మల్లెల వెంకి, అయినపూడి రవికుమార్, దుగ్గిరాలపాటి కమల్ తదితరులు పాల్గొన్నారు...

# అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం

## మధిర నియోజకవర్గం లో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క





**మధిర, సూర్య మేజర్ న్యూస్:** అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని డిప్యూటీ సీఎం, ఆర్దిక, విద్యుత్ శాఖ ల మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం మధిర నియోజకవర్గంలో బీటీ రోడ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన నిమిత్తం విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కు నియోజకవర్గ ప్రజలు నాయకులు, మహిళలు, కాంగ్రెస్ శ్రేణులు దారి పొడవున కోలాట బృందాలతో పూల వర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు. నియోజకవర్గ పరిధిలోని చింతకాని మండలం గాంధీనగర్ లో బొప్పారం నుంచి గాంధీనగర్ వరకు రూ.1 కోటి 75 లక్షల రూపాయలతో బీటీ రోడ్ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం మధిర మండలం వంగవీడు గ్రామానికి చేరుకున్న ఆయన రూ.30 కోట్లతో బోనకల్లు- అళ్ళపాడు- వంగవీడు గ్రామాల ను కలుపుతూ నిర్మాణం చేపట్టనున్న బీటి రోడ్డు కు శంకుస్థాపన చేశారు. భోజనం విరామ అనంతరం రూ. 70 లక్షల రూపాయలతో చిలుకూరు శివాలయం వద్ద, 2 కోట్ల 85 లక్షల తో చిలుకూరు నుండి దొడ్డ దేవరపాడు వరకు చేపట్టనున్న బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. అనంతరం రూ. 2 కోట్ల 75 లక్షల రూపాయలతో మండల పరిధిలోని మర్లపాడు- పెనుగోలను- సిద్ధినేనిగూడెం కలుపుతూ నిర్మాణం చేయనున్న లింకు బిటి రోడ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం మాటూరు చేరుకొని మాటూరు నుండి మధిర మున్సిపాలిటీ ముస్లిం కాలనీ వరకు 5 కోట్ల రూపాయలతో నిర్మాణం చేయనున్న బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా స్థానికంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రజలను ఉద్దేశించి డిప్యూటీ సీఎం మాట్లాడారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన గ్యారెంటీలను తమ ప్రభుత్వం అమలు చేస్తుందని వివరించారు. రాష్ట్ర సంపద రాష్ట్ర ప్రజలకు చెందాలని తమ ప్రభుత్వం ఈ గ్యారెంటీలను తీసుకువచ్చింది అన్నారు. గత దశాబ్ద పాలనలో అప్పుల పాలైన తెలంగాణను ఆర్థిక సంక్షోభం నుంచి గట్టెక్కిస్తున్నామని చెప్పారు. సంపదను సృష్టించి, సృష్టించిన సంపదను ప్రజలకు పంచుతామన్నారు. ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వంలో మహిళలను మహారాణులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఇందిరమ్మ ప్రభుత్వం ముందుకు పోతుందని చెప్పారు. మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించామన్నారు. ఆర్థికంగా ఎదగడానికి క్యాంటీన్ల నిర్వహణ బాధ్యతను అప్పగించామన్నారు. తెలంగాణలోని అన్ని గ్రామాల్లో ఏర్పాటు చేయబోతున్న మీ సేవ సెంటర్ల నిర్వహణ కూడా మహిళలకు అప్ప చెప్తామని చెప్పారు. మహిళలు ఆర్థిక స్వావలంబన కొరకై తమ ప్రభుత్వం మహిళ స్వయం సహాయక సంఘాలను ప్రోత్సహిస్తుందని వివరించారు.అత్యంత వేగంగా పనులు పూర్తి చేసి ఈ బీటీ రోడ్లను ప్రజలకు అందుబాటులో తేవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు







## మెరుగైన వైద్య సేవలందించి ప్రజల మన్ననలు పొందండి





**స్తంభాద్రి నూతన హాస్పిటల్ ను ప్రారంభించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క,వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.**



**ఖమ్మం , సూర్య బ్యూరో :** అత్యాధునిక సాంకేతికత, అత్యుత్తమ నిపుణుల వైద్య బృందం తో ప్రజానీకానికి నాణ్యతతో కూడిన మెరుగైన వైద్యసేవలు అందించేందుకు స్తంభాద్రి హాస్పిటల్ ను నెలకొల్పడం జరిగింది.ఈ హాస్పిటల్ ను ఖమ్మం లోని నెహ్రూ నగర్ లో నూతనంగా నిర్మించిన స్తంభాద్రి హాస్పిటల్ ను ఆదివారం డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, రాష్ట్ర వ్యవసాయమంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ప్రారంభించి వారు మాట్లాడారు..ఖమ్మం నగరం నడిబొడ్డులో ఖమ్మం ఉమ్మడి జిల్లాలతో పాటుగా సమీప జిల్లాలు సూర్యాపేట, నల్లగొండ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మహబూబాబాద్ జిల్లా, సమీప సరిహద్దు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ లోని వత్సవాయి, నందిగామ, ప్రాంతాలనుంచి కూడా ప్రజలు వైద్య సేవలు పొందేందుకు ఖమ్మం జిల్లా కేంద్రానికి వస్తున్న నేపద్యంలో సామాన్య...మధ్యతరగతి ప్రజానీకానికి అత్యాధునిక సౌకర్యాలతో,మెట్రోపాలిటన్ నగరాలకు ధీటుగా స్తంభాద్రి యాజమాన్యం అడ్వాన్స్ వైద్యంను అందుబాటులోకి తీసుకు రావడం సంతోషాదయకమని వారన్నారు...హాస్పిటల్ లో ఒకేచోట దశబ్దకాలం అనుభవం కలిగిన ఐదు రకాల ప్రత్యేక(స్పెషలైజేషన్) వైద్య బృందంచే సేవలు కలిగి ఉండటం హర్షదాయకమని అన్నారు.ప్రజలకు నాణ్యతతో కూడిన వైద్య సేవలు అందిస్తూనే నిరుపేదలకు రాయితీ విధానాన్ని అందిస్తూ.., వారి మన్ననలను పొందాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం స్తంభాద్రి హాస్పిటల్ వైద్య బృందం న్యూరో సర్జన్ డాక్టర్ గట్టినేని సురేష్, ఆర్థో డాక్టర్ డాక్టర్ మేదరమెట్ల అనిల్ కుమార్,యురాలజిస్టు డాక్టర్ గుమ్మడి రాఘవేంద్ర, కార్డియాలజిస్టు డాక్టర్ పేర్ల హర్షతేజ, ఎండి జనరల్ మెడిసిన్ డాక్టర్ దొగిపర్తి కృష్ణ సుమంత్ లు మాట్లాడుతూ... సువిశాలమైన స్థలంలో,
అరవై వేల చదరపు అడుగుల స్థలంలో, 130 పడకల సౌకర్యంతో... ఐదుగురు స్పెషలిస్టుల డాక్టర్ల వైద్య సేవలతో స్తంభాద్రి హాస్పిటల్ ను నెలకొల్పడం తమ అదృష్టమని, అత్యాధునిక సౌకర్యాలతో ఏర్పాటు చేసుకున్న స్తంభాద్రి హాస్పిటల్ ను డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, నగర మేయర్ పూనకొల్లు నీరజ,సీపీఐ సీనియర్ నేత పువ్వాడ నాగేశ్వరరావు, ఎంఎల్ సి, బిఆర్ యస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాతా మధుల చేతుల మీదుగా ప్రార%శీ%భించుకోవడం సంతోష దాయకమన్నారు..తమ హాస్పిటల్ లో అత్యాధునిక క్యాథల్యాబ్,సిటీ స్కాన్ సౌకర్యం ను కూడా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు...ఈ కార్యక్రమంలో నాయకులు నున్నా నాగేశ్వరావు..భాగం హేమంత్ రావ్...పొతినేని సుదర్శన్,గల్లా సత్యనారాయణ ..స్థానిక కార్పొరేటర్ బిజె క్లేమెంట్ మరియు ఇతర ప్రముఖులు...తదితరులు పాల్గొన్నారు

## నక్షత్ర డిలైట్ రెస్టారెంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే





**కల్లూరు, సూర్య న్యూస్(జులై01):** కల్లూరు మెయిన్ రోడ్ లో నూతనంగా ఏర్పాటుచేసిన నక్షత్ర డిలైట్ మల్టీ క్యూస్షన్ రెస్టారెంట్ ను సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కస్టమర్లకు నాణ్యమైన ఫుడ్ అందించి వారి అభిమానాన్ని పొందాలని, వ్యాపార రంగంలో అభివృద్ధి చెందాలని రెస్టారెంట్ యాజమాన్యం డోలు వంశీ ,పొన్నంనేని మహేష్,పొన్నంనేని రామకృష్ణ లను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసుమర్తి చందర్రావు,అంకిరెడ్డి సత్యనారాయణ రెడ్డి,భాగం ప్రభాకర్ చౌదరి ,ఏనుగు సత్యంబాబు, సత్తుపల్లి నియోజకవర్గం బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఆళ్ళకుంట నరసింహారావు,ముచ్చారం మాజీ సర్పంచి శ్రీనివాసరావు, సరాబు వెంకటేశ్వరావు, చెన్నూరు కెవిఆర్,పెద్దబోయిన శ్రీనివాసరావు,మట్టా రామకృష్ణ, యాసా శ్రీకాంత్, టైలర్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## టీమ్ ఇండియా ప్రతి బారతీయుడని తలెత్తుకునేలా చేసింది : సండ్ర



**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్ :** దక్షిణాఫ్రికా పై శనివారం జరిగిన ఉత్కంఠ భరిత మ్యాచ్ లో అద్భుత విజయం సాధించిన టీమిండియా ప్రతి ఒక్క బారతీయుడిని తలెత్తుకునేలా చేసిందని సత్తుపల్లి మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకటవీరయ్య అన్నారు.ఈ సందర్భంగా టీమిండియా సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఆత్మవిశ్వాసం, దృఢ సంకల్పం, టీం వర్క్ తో పనిచేసినట్లైతే ఏ రంగంలోనైన విజయం సాధించవచ్చని నిరూపించటానికి మన భారత్ క్రికెట్ జట్టు చక్కటి ఉదాహరణనన్నారు. రానున్న రోజులలో మరిన్ని విజయాలు సాధించి భారత కీర్తి ప్రతిష్టలు మరింత పెంచాలని ఆకాంక్షించారు.

# సింగరేణి సంస్థ సీఎండీ బలరామ్ కు ట్రీ మ్యాన్ ఆఫ్ తెలంగాణ అవార్డు




### -హైదరాబాద్ లో ప్రదానం చేసిన ప్రముఖ గ్రీన్ మ్యాపుల్ సంస్థ

కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)- సింగరేణి సంస్థను పర్యావరణ హిత సంస్థగా మార్చడమే కాకుండా అందరిలోనూ పర్యావరణ స్ఫూర్తిని పెంచేందుకు తానే స్వయంగా 18 వేలకు పైగా మొక్కలు నాటి, తెలంగాణలోని 6 జిల్లాల్లో 35 చిన్న అడవులను(మినీ ఫారెస్ట్) సృష్టించినందుకు గుర్తింపుగా సింగరేణి సంస్థ ఛైర్మన్, ఎండీ ఎన్.బలరామ్ కు గ్రీన్ మ్యాపుల్ ఫౌండేషన్ వారు "ట్రీ మాన్ ఆఫ్ తెలంగాణ "అనే ప్రతిష్టాత్మక అవార్డును ప్రదానం చేశారు. శనివారం రాత్రి హైదరాబాద్ లో నిర్వహించిన గ్రీన్ మ్యాపుల్ ఫౌండేషన్ -2024 అవార్డుల ప్రదానోత్సవంలో ఆ సంస్థ ఎండీ అశుతోష్ వర్మ, ఎన్టీపీసీ, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల ఉన్నతాధికారులు సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ కు ఈ అవార్డును అందజేశారు. దేశంలో పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్న ప్రభుత్వ రంగ, ప్రైవేట్ రంగ దిగ్గజ కంపెనీలు, అందులోని ప్రభావశీల వ్యక్తులకు గ్రీన్ మ్యాపుల్ వారు ప్రతి ఏడాది ఇటువంటి ప్రోత్సాహక అవార్డులు అందజేస్తున్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ బలరామ్ ఇప్పటికే స్వయంగా 18వేలకు పైగా మొక్కలు నాటారని, సింగరేణి సంస్థ కూడా ఆరు కోట్లకు పైగా మొక్కలు నాటి పర్యావరణానికి మేలు చేస్తున్న సంస్థల్లో అగ్రగామి గా నిలిచిందని పేర్కొన్నారు. సివిల్ సర్వీసెస్ అధికారిగా ఉన్నత స్థాయిలో తీరిక లేకుండా ఉన్నప్పటికీ పర్యావరణ పరిరక్షణ కోసం ఒక్కడే 18 వేల మొక్కలు నాటి 6 జిల్లాల్లో 35 చిన్న అడవులుగా( మినీ ఫారెస్ట్ ) సృష్టించడం దేశంలోనే అత్యంత అరుదని కొనియాడారు. ఈ సందర్భంగా ఛైర్మన్ ఎన్.బలరామ్ మాట్లాడుతూ బొగ్గు ఉత్పత్తి చేస్తున్న తమ సంస్థ నిబంధనల ప్రకారం పచ్చదనాన్ని కాపాడడంతో పాటు స్వచ్ఛందంగా కూడా పర్యావరణ పరిరక్షణకు అనేక కార్యక్రమాలు చేపడుతోందని, సింగరేణి వ్యాప్తంగా 6 కోట్లకు పైగా మొక్కలు నాటినట్లు చెప్పారు. సింగరేణి సంస్థ చేస్తున్న పర్యావరణ హిత చర్యలకు గుర్తింపుగా 2021-22వ సంవత్సరంలో కార్బన్ న్యూట్రాలిటీ కంపెనీగా సీఏం పి డి ఐ గుర్తించిందని పేర్కొన్నారు. ప్రతి అడుగు పచ్చదనం అన్న నినాదంతో సింగరేణిలో మొక్కలు నాటే యజ్ఞాన్ని కొనసాగిస్తున్నట్లు తెలిపారు. సింగరేణి వ్యాప్తంగా ఎక్కడ ఖాళీ స్థలం కనిపించినా మొక్కలు నాటాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నట్లు వెల్లడించారు. ఈ ఏడాది వన మహోత్సవంలో మరో 2 వేల మొక్కలు నాటాలని వ్యక్తిగత లక్ష్యాన్ని పెట్టుకున్నట్లు వివరించారు. దీంతో 20 వేల మొక్కలు నాటినట్లు అవుతుందన్నారు. కంపెనీలో ఈ ఏడాది 40 లక్షల మొక్కలు నాటేందుకు సిద్ధమైనట్లు తెలిపారు. అలాగే పిల్లల్లో చిన్నతనం నుంచే పర్యావరణ స్ఫూర్తిని పెంచేందుకు వీలుగా సింగరేణి పాఠశాలల్లో పర్యావరణ సిలబస్ను బోధిస్తున్నామని.. ప్రతి క్లాస్ లోనూ గ్రీన్ కెప్టెన్లను నియమించి పర్యావరణ పరిరక్షణపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందిస్తున్నట్లు చెప్పారు. తనకు అవార్డును ప్రకటించిన నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపిన ఆయన ఈ అవార్డు సింగరేణిలోని పర్యావరణహితులందరికి చెందుతుందన్నారు. ఇదే స్ఫూర్తితో మరిన్ని పర్యావరణహిత కార్యక్రమాలు కొనసాగించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీపీసీ, ఆయిల్ ఇండియా తదితర కంపెనీల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# శకుంతల సేవలు అభినందనీయం




### - వైద్యాధికారి దినేష్

టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)- ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సులానగర్ లో హెల్త్ సూపర్వైజర్ గా పని చేస్తున్న వీసం శకుంతల సేవలు అభినందనీయం అని వైద్యాధికారి దినేష్ అన్నారు. శకుంతల ఉద్యోగ విరమణ సందర్భంగా ఉద్యోగ విరమణ వేడుక సమావేశం వైద్యశాలలో ఏర్పాటు చేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ కందుల దినేష్ మాట్లాడారు. ప్రభుత్వ ఉద్యోగం చేయాలంటే మహిళలు భయపడే రోజుల్లో అందునా గిరిజన కుటుంబం నుంచి వచ్చి 34 సంవత్సరాల కు పైగా వైద్య ఆరోగ్య శాఖలో అందునా కమ్యూనికేషన్స్ రహదారులు సరిగ్గా లేని సమయంలో మారుమూల ప్రాంతాలలో గిరిజనులకు ప్రభుత్వం ఇచ్చేవైద్య సేవలు అంకితభావంతో ప్రజలకు అందించడంలో వీసం శకుంతల కృషి మరిచి పోలేనివని ఇప్పటికీ ప్రజలు ఆమెకి ఇస్తున్న గౌరవమే దీనికి నిదర్శనమని అన్నారు. ఆమెకు ఉన్న ఒర్పు సహనం ఇతరులకు ఎంతో ఆదర్శమని వైద్యాధికారి ఆమె సేవలను కొనియాడారు. 1990 మే లో వేలేరుపాడు కోయిదాలో ఏఎన్ఎం గా ఉద్యోగం పొంది సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని గంగారం సబ్ సెంటర్ లో, రేగళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏఎన్ఎం గా పనిచేసి హెల్త్ సూపర్వైజర్ గా పదోన్నతిపై సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తిరిగి వచ్చి ఇక్కడ సేవలందించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వక్తలు ఆమెతో కలిసి పని చేసిన తమ అనుభవాలను ఆమె అందించిన విశేషమైన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లు వజ్జా పార్వతి, సీతమ్మ భద్రమ్మ, సత్యవతి, ఆరోగ్య విస్తరణాధికారి దేవా,ఇల్లందు సబ్ యూనిట్ అధికారి హరికృష్ణ, పబ్లిక్ హెల్త్ నర్సులు చంద్రకళ, దయామణి, తెరోజా, సూపర్వైజర్లు పోరండ్ల శ్రీనివాస్, గుజ్జా విజయ, కృష్ణ కుమార్, వైద్య సిబ్బంది, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన ఇద్దరు పోలీసు అధికారులు

### -ఘనంగా సత్కరించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



కొత్తగూడెం క్రైమ్, సూర్య(మేజర్ న్యూస్) - పోలీస్ శాఖలో విధులు నిర్వర్తిస్తూ పదవీ విరమణ పొందిన ఏఎస్ఐ గురునాదం, ఏఆర్ఎస్సై అబ్బయ్య లను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తన కార్యాలయంలో ఆదివారం ఘనంగా సత్కరించారు. స్పెషల్ బ్రాంచ్ లో ఏఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్న గురునాదం, జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ లో ఏఆర్ఎస్సైగా విధులు నిర్వర్తిస్తున్న అబ్బయ్య పోలీసు శాఖలో తమ సర్వీస్ ను ముగించుకొని పదవీ విరమణ పొందడం జరిగింది. గత 40 సంవత్సరాలుగా క్రమశిక్షణతో పోలీస్ శాఖలో పనిచేస్తూ ప్రజలకు సేవలు అందించిన ఈ ఇద్దరు అధికారులను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. పదవీ విరమణ అనంతరం ప్రభుత్వం నుంచి వారికి చెందాల్సిన అన్ని రకాల ప్రతిఫలాలను త్వరితగతిన అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులకు సూచించారు. పదవీ విరమణ పొందిన పోలీసు అధికారుల కుటుంబ సభ్యులకు వివరాలను అడిగి తెలుసుకున్నారు. తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా గడపాలని తెలిపారు. భవిష్యత్తులో ఏ విధమైన సహాయం కావాలన్నా వెంటనే తమను సంప్రదించాలని వారికి తెలియజేశారు. పదవీ విరమణ పొందిన ఇద్దరు అధికారులు పోలీసు శాఖలో తమ అనుభవాలను ఎస్పీ తో పంచుకున్నారు. అనంతరం జిల్లా పోలీసు శాఖలో వారు అందించిన సేవలకు గాను ఎస్పీ వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు శ్రీనివాసరావు, ఎస్బి ఎస్సై శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ అశ్వాపురం 7 వ ప్రెసిడెంట్ గా సింగం శ్రీధర్




అశ్వాపురం,సూర్య(మేజర్ న్యూస్) - లయన్స్ క్లబ్ ఆఫ్ అశ్వాపురం 7 వ ప్రెసిడెంట్ గా సింగం శ్రీధర్ , అడ్వకేట్ సెక్రెటరీ గా సాధిక్ పాషా, ట్రెజరర్ గా రామలింగేశ్వర రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ నూతన కార్యవర్గం ఇన్స్టలేషన్ ఆఫీసర్ పోరెడ్డి గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేసి 2024-25 సంవత్సరానికి పదవీ బాధ్యతలు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇండక్షన్ ఆఫీసర్ ఏ కోటేశ్వరరావు ,సుంకరి సురేందర్, గాజుల రమేష్ , గంట రమేష్, లైన్స్ క్లబ్ ఆఫ్ అశ్వాపురం, భద్రాచలం, మణుగూరు సభ్యులు పాల్గొనడం జరిగింది.

# శ్రీరాములు రాయమల్లు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)- రామవరం 12వ వార్డు (సి.ఆర్.పి క్యాంప్) లో శ్రీరాములు రాయమల్లు చర్లబుల్ ట్రస్ట్ నిర్వాహకులు శ్రీరాముల విశ్వనాథ్ లక్ష్మీ దంపతుల ఆధ్వర్యంలో ఆదివారం సుమారు 100మంది స్కూల్ విద్యార్థులకు నోట్బుక్స్ , విద్యార్థులకు ఉపయోగపడే స్టేషనరీ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రిన్సిపాల్ రాయలింగు ,బండి భాస్కర్, అనుదీప్ మాట్లాడుతూ అన్ని దానాల కన్నా విద్యా దానం గొప్పదని ఈనాటి బాలలే రేపటి తరం పౌరులని, నోట్ పుస్తకాలు అందుకున్న విద్యార్థులు బాగా చదువుకుని తల్లిదండ్రులకు, సమాజానికి మంచి పేరు తేవాలని రాబోయే తరాలకు సేవ చేయాలని విశ్వనాథ్ దంపతులు కోరారు శ్రీరాముల రాయ మల్లు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉపయోగపడే ఇంత మంచి కార్యక్రమం నిర్వహించడం ఎంతో గొప్ప విషయమని చార్లబుల్ ట్రస్ట్ సేవలు ఇదే విధంగా సమాజంలో అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడే పదేలా యువతకు సాగాలని ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించే అన్ని కార్యక్రమంలో భాగస్వామ్యం అవుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మిత్రులు జెల్లి శ్రీను, ఉమాకాంత్ గంట, మరియు ట్రస్ట్ సభ్యులు వెంకట్ మర్రి కృష్ణ, సంపత్,దేవిద్, మెల్లం పురుషోత్తం, వేణు, రమేష్,సిరి రాందేవ్, వీరు, రామకృష్ణ, కత్తి శ్రీను,కృష్ణ, మరియు వార్డు పెద్దలు పాల్గొన్నారు.

# సదానందం సేవలు మరువలేనివి

### -పదవి విరమణ సందర్భంగా సన్మానించిన ప్రాజెక్ట్ ఆఫీసర్ బొల్లం వెంకటేశ్వర్లు



ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)- ఇల్లందు ఏరియా జెకె5 ఉపరితల గనిలో ఇప్పటివరకు విధులు నిర్వహించిన ఎం. సదానందం సేవలు మరువలేనివని ప్రాజెక్ట్ ఆఫీసర్ బొల్లం వెంకటేశ్వర్లు అన్నారు. ఉద్యోగ విరమణ పొందుతున్న యం.సదానందాన్ని ఆదివారం ఘనంగా సన్మానించిన అనంతరం ఆయన మాట్లాడారు. ఉద్యోగ విరమణ అనంతరం రావాల్సినటువంటి బెనిఫిట్స్ (గ్రాట్యూవిటి, సీ.ఎం.పి.ఎఫ్, పెన్షన్ ఆర్డర్, ఎఫ్.బి.ఐ.ఎస్ మొత్తం వారికి అందజేయడం జరుగుతుందని అన్నారు. సదానందం వివిధ హోదాలల్లో అంకిత భావంతో పనిచేసి అందరిమన్ననలను పొందారని, వారి శేష జీవితం సుఖమయంగా ఉండాలని కోరుకున్నారు. గని మేనేజర్ పూర్ణచందర్, సేఫ్టీ ఆఫీసర్ శివప్రసాద్, ఇంజనీర్ చిన్నయ్య, ఏరియా పిట్ కార్యదర్శి సంజీవ చారి, నవీన్ కుమార్ ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# అవార్డులను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు రాణించాలి





-జిల్లా విద్యాశాఖ అధికారి

చుంచుపల్లి,సూర్య(మేజర్ న్యూస్)- వివిధ రంగాల్లో రాణించిన విద్యార్థులకు రోటరీ క్లబ్ వంటి అంతర్జాతీయ సంస్థలు అందించే అవార్డులు విద్యార్థులకు ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉంటాయని, వాటిని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. వెంకటేశ్వర చారి తెలిపారు. ఆదివారం రోటరీ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం వారి ఆధ్వర్యంలో కొత్తగూడెంలోని పెన్షనర్స్ భవనంలో జరిగిన రోటరీ యంగ్ ఎచివర్స్ అవార్డ్ ప్రధాన వేడుకలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ రోటరీ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం వారు పదవ తరగతిలో అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అలాగే ఇన్స్పైర్ కార్యక్రమంలో భాగంగా జాతీయ స్థాయికి ఎన్నికైన విద్యార్థులను అవార్డులతో సత్కరించడం అభినందనీయమని, వీరి సేవలు విద్యారంగం పట్ల మరింతగా పెరగాలని ఆకాంక్షించారు. మరొక అతిథి జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి. రాధాకృష్ణమూర్తి మాట్లాడుతూ నిరంతరం సమాజంలోని వివిధ రకాల వ్యక్తులతో కలిసి ఉండే తమకు విద్యార్థులతో కలిసి వాళ్లతో ముచ్చరించడం వారికి అవార్డులను ప్రధానం చేయటం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని తెలిపారు. రోటరీ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం వారు మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ సమాజానికి మరింత సేవ చేయాలని సూచించారు. అంతేగాక రోటరీ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం వారు వివిధ రకాల వృత్తులలో ప్రతిభ కనబరిచిన ముగ్గురికి రోటరీ వొకేషనల్ ఎక్సెలెన్స్ అవార్డులను కూడా ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం అధ్యక్షులు శ్రీమతి పోసాని అరుణ, కార్యదర్శి పి. సుజాత, ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ జే. అబ్రహాం, అసిస్టెంట్ గవర్నర్ శ్రీ ఎస్. సత్యనారాయణ, ఒకేషనల్ డైరెక్టర్ ఏ. నాగరాజశేఖర్, క్లబ్ ట్రైనర్ యు. ఆనంద కుమార్, సీనియర్ రొటేరియన్ ఏ. పాపన్న, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అవార్డు గ్రహీతల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఈనెల 4న చలో ఖమ్మం సభను జయప్రదం చేయండి

-పివైఎల్ రాష్ట్ర అధ్యక్షులు మోకాళ్ళ రమేష్.

ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)- ఈనెల 4న తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరు దు దొడ్డి కొమరయ్య 78 వర్ధంతి సందర్భంగా ఖమ్మంలో జూలై 4న సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ రెండు పార్టీల రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో భారీ స్థాయిలో సదస్సు నిర్వహిస్తున్నామని,ఈ సదస్సును జయప్రదం చేయాలని ప్రగతిశీల యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మోకాళ్ళ రమేష్ విజ్ఞప్తి చేశారు. భక్త రామదాసు కళాక్షేత్రంలో జరిగే ఈ కార్యక్రమం లో రైతు కూలీలు,ప్రజలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మసివాగులో ఆదివారం దొడ్డి కొమరయ్య వర్ధంతి సభను విజయవంతం చేసేందుకు ముఖ్య కార్యకర్తలతో సన్నాహక సమావేశం జరిగింది. రైతు కూలి సంఘం మండల అధ్యక్షులు కిన్నెర రాజయ్య అధ్యక్ష వహించిన సమావేశంలో మోకాళ్ళ రమేష్ మాట్లాడుతూ దేశంలో నూటికి 70 శాతం మంది గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తున్నారని, వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తున్న ప్రజలకు భూమి లేకపోవడం పెద్ద సమస్యగా ఉందని దేశంలో భూమి అత్యధిక శాతం భూస్వాములు, పెట్టుబడిదారులు, రియల్ ఎస్టేట్ వ్యాపారుల చేతుల్లో ఉండటం వలన,రైతుల దీన పరిస్థితి వలన పట్టణ ప్రాంతాల్లో కూలీలుగా మారుతున్నారని, ఆత్మాభిమానాన్ని చంపుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దట్టమైన అడవులను సైతం కబలించివేసే కార్పొరేట్ సంస్థలకు బిజెపి నరేంద్ర మోడీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అప్పగిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.దేశంలో ప్రజలకు భూమి సమస్య కీలకమైన సమస్యగా ఉందని దున్నేవానికి భూమిని కేటాయించడం ద్వారా భూస్వాములు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు,ల్యాండ్ బ్యాంకులు, కార్పొరేట్ సంస్థల చేతుల్లో ఉన్న లక్షలాది ఎకరాల భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని రైతులకు అప్పగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు కిన్నెర రాజయ్య, రావూరి ఉపేందర్ రావు, కిన్నెర గోపాల్ ,లింబ, సమ్మయ్య, సత్యం, శ్రీను తదితరులు పాల్గొన్నారు

# ఏఆర్ఎస్ఐ నారాయణ రాజు పదవి విరమణ

-సన్మానించిన బెటాలియన్ కమాండెంట్



కొత్తగూడెం క్రైమ్, సూర్య(మేజర్ న్యూస్) - లక్ష్మీదేవిపల్లి మండలపరిధిలోని చాతకొండ లో గల 6వ బెటాలియన్ కమాండెంట్ డి.శివ ప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు, బెటాలియన్ పోలీసు అధికారుల ఆధ్వర్యంలో 6వ బెటాలియన్ కు చెందిన ఏఆర్ఎస్ఐ వి.నారాయణ రాజు వారి కుటుంబ సభ్యుల సమక్షంలో ఆదివారం పదవి విరమణ చేశారు. 1983వ బ్యాచ్ కు చెందిన ఇతను పోలీసు కానిస్టేబుల్ గా భర్తీ అయ్యి 41 సంవత్సరాలు పోలీసు వృత్తిలో విధులు నిర్వహించారు. బెటాలియన్ పోలీసు అధికారులు ఏఆర్ఎస్ఐ నారాయణ రాజు కి సన్మానం చేసి, పదవి విరమణ శు భాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా బెటాలియన్ పోలీసు అధికారులు మాట్లాడుతూ రిటైర్మెంట్ అనేది వ్యక్తి జీవితంలో నారాయణ రాజు తన ఉద్యోగ విధులలో నీతి, నిజాయితీగా పని చేసి, తన తోటి సిబ్బందికి ఆదర్శంగా నిలిచారని తెలియచేశారు. అలాగే పదవి విరమణ అనంతరం కూడా ఆరోగ్యంగా ప్రశాంతవంతమైన జీవితాన్ని గడపాలని కోరుకుంటున్నామన్నారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్లు హెచ్. అబ్దుల్ రషీద్, బి.జవహర్ లాల్, బెటాలియన్ ఆర్ఐ లు రాంబ్రహ్మం, జి.వి రామారావు, శ్రీ స్వామి, ఆర్ఎస్ఐలు, బెటాలియన్లో విధులు నిర్వర్తిస్తున్న సిబ్బంది పాల్గొన్నారు.

## డీఎస్సీ ని 90 రోజుల వరకు వాయిదా వేయాలి - బీజేపీ మండల అధ్యక్షులు శివ ప్రసాద్



పినపాక, సూర్య (మేజర్ న్యూస్)- డీఎస్సీ ని 90 రోజుల వరకు వాయిదా వేయాలని బీజేపీ మండల అధ్యక్షులు శివ ప్రసాద్ ప్రభుత్వాన్ని కోరారు.ఆదివారం భద్రాద్రి జిల్లా పినపాక మండలం దుగినేపల్లి లో మాట్లాడారు. తెలంగాణ ముఖ్యమంత్రి కి విద్యా రంగం పైన నిరుద్యోగుల ఆవేదన పైన కనీస అవగాహన ఉంటే డీఎస్సీ నీ 90 రోజుల పాటు వాయిదా వేయాలన్నారు. నిరుద్యోగుల ఉసురు పోసుకోవద్దన్నారు. ఇటీవల జరిగిన టెట్ లో దాదాపు 10 వేల మంది క్వాలిఫై అయ్యారని కావున కనీసం 3నెలల టైం ఇవ్వకపోతే ఎలా అని ప్రశ్నించారు. డీఎస్సీ వాయిదా వేయకపోతే పెద్ద ఎత్తున విద్యార్థులతో కలిసి ధర్నాలు చేపడతాం అని అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డీఎస్సీ అభ్యర్థులు కనీస టైం ఇవ్వకుండా ఇలా చేయడం నియంత పాలనగా ఉంటుందని, కాబట్టి ఆలోచన చేసి విద్యాశాఖ అధికారులతో చర్చించి డీఎస్సీ 3నెలలు వాయిదా వేయలన్నారు. హైదరాబాద్ కేంద్రంలో విద్యార్థులు చేస్తున్న ఆందోళనలు కనిపించడం లేదా అని ప్రశ్నించారు.

## మొక్కులు చెల్లించుకున్న టిడిపి నాయకులు

పినపాక, సూర్య (మేజర్ న్యూస్) -తెలుగుదేశం జాతీయ పార్టీ ఆంధ్రప్రదేశ్లో అఖండ విజయం సాధించి నాలుగోసారి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన సందర్భంగా తెలంగాణ రాష్ట్రం పినపాక నియోజకవర్గం లో మొక్కులు తీర్చుకుంటున్న తెలుగుదేశం పార్టీ నాయకులు చందా మధు, ధర్మరాజుల శంకర్ ఆదివారం ములుగు జిల్లా, మంగపేట మండలం, మల్లూరు గ్రామం శ్రీ శ్రీ శ్రీ హేమాచల లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం కు వెళ్లి మొక్కులు తీర్చుకొని దర్శనం చేసుకోవడం జరిగినది. ఈ సందర్భంగా చందా మధు మాట్లాడుతూ చంద్రబాబు పరిపాలనలో ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి కోసం చంద్రబాబు తలపెట్టినటువంటి ప్రతి ఒక్క పని విజయవంతమై అక్కడ ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లుటకు బాబు చేస్తున్న ప్రతి పని నెరవేరేలా స్వామివారి కృప ఉండాలని అలాగే తెలంగాణలో కూడా తెలుగుదేశం పార్టీ ఎప్పటికీ వర్ధిల్లుతుందని తెలుగు రాష్ట్రాల్లో తెలుగుదేశం పార్టీ ఆశ సాధన కోసం ప్రతి ఒక్కరం నడుం బిగించవలసిన సమయం ఆసన్నమైందని అన్నారు.



## ఈనెల 3న చలో కలెక్టరేట్ ను జయప్రదం చేయండి.

టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్) -ఈనెల 3న కస్తూర్బా గాంధీ పాఠశాలలలో పనిచేస్తున్న నాన్ టీచింగ్, వర్కర్స్ సమస్యల కోసం చేపట్టిన కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయాలని ఆ సంఘం వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోనెల రమేష్ పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రమైన టేకులపల్లి కేజీబీవీ హాస్టల్లో జనరల్ బాడి సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 470 కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల్లో, సుమారుగా 5000 మంది నాన్ టీచింగ్ వర్కర్స్ విద్యార్థినుల నాణ్యమైన విద్య కోసం 12 గంటలు శ్రమదోపిడి గురవుతూ అహర్నిశలు కష్టం చేస్తున్నారని , వారి శ్రమకు తగ్గ ఫలితం దక్కడం లేదన్నారు. ఎన్నికల సమయంలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ సిబ్బందిని రెగ్యులర్ చేస్తామని, కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు హామీలు ఇచ్చి, అధికారం చేపట్టిన తరువాత హామీలను అమలు చేయకుండా బుట్ట దాఖలు చేశారన్నారు.ఎన్నో ఏళ్ళుగా పోరాడి సాధించుకున్నచట్టాలను, కార్మికుల హక్కులకు రక్షణగా నిలిచినటువంటి 44 చట్టాలను 4 కోడ్ లుగా విభజించి ఆదాని ,అంబాని లాంటి బడా కార్పొరేట్ కంపెనీలకు కార్మికుల శ్రమను దోచిపెట్టడానికి ఈ ప్రభుత్వాలు చట్ట సవరణలు తీసుకొచ్చారన్నారు.కేజీబీవీలలో రిటైర్మెంట్ అవుతున్న మహిళా కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కింద రూ 10 లక్షలు అందించాలని, ఆ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించి వారిని ఆదుకోవాలన్నారు. మన దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు సమాన పనికి సమాన వేతనాన్ని ఇవ్వాలని ఇచ్చిన తీర్పును అమలు చేయాలన్నారు. కేజీబీవీ నాన్ టీచింగ్ సిబ్బందికి నెలకు రూ 26వేలు జీతం వేతనం ఇవ్వాలని, ఈపీఎఫ్, ఈఎస్ఐ వంటి చట్టబద్ధమైన హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. కేజీబివిలలో ఖాళీగా ఉన్న క్రింది స్థాయి పోస్టులను నింపి ,వర్కర్లపై పనిభారాన్ని తగ్గించాలన్నారు. ఏ ఎన్ ఎం లకు నైట్ డ్యూటీలు తగ్గించి, సెకండ్ ఏ ఎన్ ఎం పోస్టులను ఇవ్వాలన్నారు. ఈ ప్రభుత్వాలు ఇచ్చిన హామీప్రకారం కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్ టియు టేకులపల్లి ఏరియా కమిటీ అధ్యక్షుడు మదార్ , నాన్ టీచింగ్ వర్కర్స్ సునీత,విజయ, సాలమ్మ,బి. సునీత, ఉమా తదితరులు పాల్గొన్నారు.



# ప్రకృతి పరిరక్షనే అతని ధ్యేయం...పండ్లు ఫలాలే నిత్య నైవేద్యం





### -ఉపాధ్యాయుడు మహమూద్ పాషా జీవన శైలి పలువురికి ఆదర్శం



ఆళ్ళపల్లి, సూర్య(మేజర్ న్యూస్)- విద్యాబోధన తన వృత్తి ఐనప్పటికీ ప్రకృతి పచ్చదనం పరిరక్షణే ప్రవృత్తిగా, వినూత్న రీతిలో ప్రజలకు ప్రకృతీ పచ్చదనం పరిశుభ్రత సహజసిద్ద జీవన శైలిని గూర్చి అనేక విధాలుగా ప్రజలకు అలాగే విద్యార్ధులకు అవగాహన కలిపిస్తూ పృకృతి ప్రేమికుడుగా పలువురితో ప్రశంసలు అందుకుంటున్నారు. మండల పరిధిలోని నడిమిగూడెం పంచాయతీ జాకారం ప్రాదమిక పాఠశాల ప్రదానోపాద్యాయుడు షేక్ మహమూద్ పాషా. ఉపాద్యాయుడుగా తన వృత్తిలో అంకితభావంతో పనిచేస్తూనే పర్యావరణ పరిరక్షణలో తన ప్రత్యేకతను చాటుతూ,సామాజిక మాధ్యమం వాట్సాప్ ద్వారా మానవ మనుగడ ఆహారపు అలవాట్లు ఆరోగ్యవంతమైన జీవనం కోసం తీసుకోవలసిన జాగ్రత్తలు సహజసిద్ధంగా లభించే ఆహారం వాటి ఉపయోగం తదితర అంశాలపై అవగాహన కలిపిస్తున్నారు,కులమత భేదం లేకుండా అన్నదానకార్యక్రమాలే కాకుండా ఆపదలో ఉన్న వారికి ఆర్ధిక సహాయం అందేజేసి మానవత్వం చాటుతున్నారు. తమ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోరుతూ అనేక దఫాలుగా కేవలం ఒకపూట పండ్లు ఫలాలు బుజియిస్తూ నిరాహార దీక్షలు చేసారు. ఈ క్రమంలో ఓల్డ్ పెన్షన్ స్కీమ్, ఎమ్మెల్సీ ఎలక్షన్స్ లో ఎస్‌జిటి లకు ఓటు హక్కు :సాధనకై 108 రోజుల ఫలహార దీక్ష చేపట్టారు మహమూద్ పాషా గతంలో ఫిబ్రవరి 13 2024 నుంచి మార్చి 4 2024 వరకు ఓల్డ్ పెన్షన్ స్కీం కోసం 21 రోజుల పాటు ఒంటి పూట ఆహారం స్వీకరిస్తూ దీక్ష చేసారు. తెలంగాణ ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన రాకపోవడం వల్ల ఈసారి 108 రోజుల ఫలహారదీక్ష చేపట్టారు. ఈ ఫలహార దీక్ష జూలై 1 ,2024 నుంచి అక్టోబర్ 16 ,2024 వరకు 108 రోజుల పాటు ఫలహార దీక్షలో మొదటి 25 రోజులు ఒకపూట ఫలహారం, తర్వాత 25 రోజులు రెండు పూటల ఫలహారం, మిగిలిన 58 రోజులు మూడు పూటలా కేవలం ఫలాలను మాత్రమే ఆహారంగా స్వీకరిస్తూ దీక్షకొనసాగుతుందని తెలిపారు. ఏది ఏమైనా తోటి ఉపాద్యాయుల అభ్యున్నతికి పాటు పడుతూ సమాజ శ్రేయస్సు కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ఉపాధ్యాయుడు మహమూద్ పాషా ను పలువురు అభినందిస్తున్నారు.

# అంత్యక్రియలకు ఆర్థిక సాయం చేసిన పినపాక కాంగ్రెస్ నాయకులు



పినపాక, సూర్య (మేజర్ న్యూస్)-మండలపరిధిలోని శేగర్శల గ్రామంలో కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ చనిపోయిన ఎండి అఫ్జల్ కుటుంబాన్ని పినపాక కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గోడిశాల రామనాథం సోమవారం ఓదార్చారు. వారి కుటుంబానికి అంత్యక్రియల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారు. ఆ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.కె మదర్ సాహెబ్, జక్క వెంకటేశ్వర్లు, పోలేబోయిన రవి తదితరులు పాల్గొన్నారు.

# ఈపి ఆపరేటర్ ట్రైనీ కేటగిరి-5 పోస్ట్ ల అభ్యర్థులకు వ్రాత పరీక్ష



### -పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన డైరెక్టర్ ఆపరేషన్స్ పా

కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)- సింగరేణి సంస్థ లో మణుగూరు ఏరియా లో ఖాళీగా ఉన్న ఈపి ఆపరేటర్ ట్రైనీ ( కేటగిరీ-5) పోస్టులను అంతర్గత అభ్యర్థులతో భర్తీ చేయుటకు ఆదివారం సింగరేణి మహిళా డిగ్రీ , పీజి కళాశాలలో వ్రాత పరీక్ష నిర్వహించటం జరిగింది. సెక్యూరిటీ ,పర్సనల్ జీఎం, వెల్ఫేర్, ఆర్‌సి బి.ఆర్. ధీక్షితులు పర్యవేక్షణ లో జరిగిన ఈ పరీక్షా కేంద్రాన్ని సందర్శించి పరీక్షా విధానాన్ని డైరెక్టర్ ఆపరేషన్స్ పా ఎన్.వి.కే.శ్రీనివాస్ పరిశీలించారు. 100" ఖాళీలకు గాను డ్రైవింగ్ ప్రొఫిషియన్సీ టెస్ట్‌లో ఉత్తీర్ణులైన '828' అభ్యర్థులకు హాల్ టికెట్లు జారీ చేయగా, '826' మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈ వ్రాత పరీక్ష సెక్యూరిటీ, విజిలెన్స్ సిబ్బంది పర్యవేక్షణలో, సిసి కెమెరాల నిఘా మధ్య నిర్వహించటం జరిగింది. ఈ పరీక్ష పూర్తిగా మెరిట్ పై ఆధారపడి ఉంటుందని, దళారులకు ఎలాంటి ప్రమేయం ఉండదని, వారిని నమ్మి ఎవరూ మోసపోవద్దని సూచించారు. ఈ పరీక్ష ఫలితాలు ఆదివారం రాత్రి నుంచే సింగరేణి వెబ్ సైట్, సింగరేణి ప్రధాన కార్యాలయ ముఖద్వారం వద్ద నోటీస్ బోర్డుద్వారా తెలియజేయటం జరుగుతుంది అని డైరెక్టర్ ఆపరేషన్స్ పా తెలియజేశారు. ఈ పరీక్ష నిర్వహణ పరిశీలనలో జిఎం(ఐటి) జి.రామ్ కుమార్ రావు, డిజిఎం (పర్సనల్) పి.వేణు గోపాల రావు, డిజిఎం(విజిలెన్స్) వి.ఎన్.వి.ఎస్.ఆర్. శాస్త్రి, విజిలెన్స్ ఆఫీసర్ షాకీర్ మొహినుద్దీన్, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ జాకీర్ హుస్సేన్, పర్సనల్ మేనేజర్ కే.ప్రకాశ రావు, డివై.పిఎం లు డి.నాగేశ్వర రావు, కే.సంతోష్ కుమార్, డివై.మేనేజర్(ఐటి) ఎన్.చంద్ర శేఖర్, మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శారద , ఇతర అధికారులు, సెక్యూరిటీ సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు.



# 3వ రోజు ఘనంగా నాటకోత్సవాలు







పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్)- ఈ నెల 28వ తేదీన పాకాలపాటి కృష్ణయ్య సాంస్కృతిక కళాపీఠం, తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక శాఖ హైద్రాబాద్ వారి సౌజన్యంతో ప్రారంభమైన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల నాటకోత్సవాలు ఆదివారం నాటికి 3వ రోజుకు చేరుకున్నారు. ఈ కార్యక్రమములో మధిర రంగస్థల కళాకారుల సమాఖ్య అధ్యక్షులు పి.శ్రీకృష్ణప్రసాద్, ప్రముఖ రచయిత కవి నంది అవార్డు గ్రహీత తాటికొండల నర్సింహరావు, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావులు ముఖ్యఅతిథులుగా పాల్గొని ఉత్సవాలను ప్రారంభించారు. అనంతరం ఏకపాత్రాభినయ పోటీల్లో భాగంగా బోను లక్ష్మీనారాయణ, చందర్లపాడు దుర్గారావులచే కాటి కాపరి దృశ్యం, విజయవాడ షేక్ బుజిసాహెబ్ సత్యహరిశ్చంద్ర నాటకం, లింగగూడెం పెనుబల్లి మంతలా వారిచే శ్రీకృష్ణ రాయబారము దృశ్యం, షేక్ మహబూబ్‌చే శ్రీమధరాట్ పోతులూరి వీరబ్రహ్మ చరిత్ర నుండి పోతులూరయ్య పాత్ర, పాల్వంచ కళాకారులచే బాలాజీ దర్శనము దృవ్యం, వైరా సాంబశివరావుచే లాజర్‌దనవంతుడు నాటకము నుండి సైతాన్ పాత్ర, ఖమ్మం జిల్లా శీలం వెంకట నారాయణరెడ్డిచే శ్రీరామాంజనేయ యుద్ధం నుండి విశ్వామిత్ర పాత్ర, పెదమునగాల నుండి చింత లక్ష్మణమూర్తి చే అర్జున పాత్ర ప్రదర్శనలు ప్రేక్షకులను రంజింపచేశాయి. ఈ కార&ంయక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు కొండం వెంకన్న గౌడ్, పాకాలపాటి రోశయ్యచౌదరి, నాగరాజు, పుల్లయ్య, శ్రీ సీతారామాంజనేయ కళాపరిషత్ అధ్యక్షులు గడ్డం సుబ్బారావు పాల్గొన్నారు.

# మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించిన బిజెపి నాయకులు



అశ్వాపురం,సూర్య(మేజర్ న్యూస్) - భారత ప్రధాని నరేంద్ర మోడీ దూరదర్శన్ ద్వారా ప్రత్యక్షంగా మాట్లాడే 111వ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని ఆదివారం మండలంలోని బిజెపి నాయకులు టీవీలో వీక్షించారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ పార్లమెంట్ కన్వీనర్ ఐకార్ మెంబర్ ముస్కు శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ నరేంద్ర మోడీ మూడవసారి ప్రధానమంత్రి అయిన తర్వాత నిర్వహించిన మన్ కీ బాత్ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకై ప్రతి ఒక్కరు అమ్మ పేరుతో వారి గుర్తుగా మొక్కను నాటాలని దేశ ప్రజలకు పిలుపునిచ్చారని తెలిపారు. అదేవిధంగా ఈ కార్యక్రమం ద్వారా ప్రధాని నరేంద్ర మోడీ దేశ ప్రజలందరినీ మమేకం చేస్తూ భారతదేశ ఆచారాలు సాంప్రదాయాలు సంస్కృతిని, దేశంలోని వివిధ వివిధ రకాల కళారూపాలను నూతన వ్యవసాయ పద్ధతులను పలు రకాల చేతివృత్తులను ప్రపంచానికి పరిచయం చేసే వేదికగా ఈ కార్యక్రమం ద్రోహద పడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా ప్రధాన కార్యదర్శి తాటిపాముల ఐలయ్య, మండల అధ్యక్షులు కల్లూరి రామారావు, కార్యదర్శి కోలా భాస్కర్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కొల్లులింగారెడ్డి, ఓబిసి మోర్చా మండల అధ్యక్షులు గోసుల రాములు, నెల్లిపాక పిఏసిఎస్ డైరెక్టర్ ముస్కు ధనలక్ష్మి, మండల కార్యవర్గ సభ్యులు బలబద్ర రామకృష్ణ, బూతు అధ్యక్షులు పసునూరి సురేష్, తాటి చిరంజీవి, దుర్గారావు తదితరులు వీక్షించారు.



## ఏరియాలోని పద్మావతి ఖని మైన్ లోని సేఫ్టీ పూజ

కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)- కొత్తగూడెం ఏరియాలోని పద్మావతి ఖని మైన్ లో సేఫ్టీ పూజను ఆదివారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చైర్మన్ ఆధ్వర్యంలో మ్యాన్ రైడింగ్ సిస్టంను ప్రారంభించడం జరిగిందని అప్పటినుంచి గనిలో ఉద్యోగస్తుల గైర్హాజరు శాతం తగ్గి హాజరు శాతం పెరుగుతోందని తెలియజేశారు. ఉద్యోగులు వారికి కేటాయించిన పనులలో శ్రద్ధగా రక్షణతో చేయాలని ప్రతి ఒక్కరికి రక్షణ ప్రథమము అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓటు జిఎం జీవి కోటిరెడ్డి, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, పద్మావతి ఖని మైన్ ఏజెంట్ బి రవీందర్, మేనేజర్ పాలడుగు శ్రీనివాస్, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## హ్యాట్సాఫ్ టీం ఇండియా

### -ప్రపంచకప్ విజేత భారత జట్టుకు ఎమ్మెల్యే పాయం అభినందనలు



మణుగూరు, సూర్య (మేజర్ న్యూస్) - టీ ట్వంటీ క్రికెట్ ప్రపంచ కప్ ఫైనల్లో దక్షిణాఫ్రికా పై భారత జట్టు ఘన విజయం సాధించడం పట్ల పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు హర్షం వ్యక్తం చేశారు. 17 ఏళ్ల నిరీక్షణ తరువాత టీ ట్వంటీ వరల్డ్ కప్ లో భారత్ విజయం తనకు సంతోషాన్ని కలిగించిందని తెలిపారు. ఈ సందర్భంగా కెప్టెన్ రోహిత్ బృందానికి అభినందనలు తెలిపారు. టీం ఇండియా ప్రపంచ కప్ గెలవడం పట్ల దేశ ప్రజలకు , క్రికెట్ అభిమానులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ విజయం రేపటి భవిష్యత్ క్రీడాకారులను మరింత ప్రోత్సహించడానికి ఉపయోగపడుతుందని ఆకాక్షించారు.

## ఈనెల 4న ఖమ్మంలో జరిగే దొడ్డి కొమరయ్య వర్ధంతి సదస్సును జయప్రదం చేయండి

### - ఆవునూరి మధు



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)- ఈనెల 4న ఖమ్మంలో జరిగే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో దొరలను, భూస్వాములను గడగడలాడించి ప్రజల కోసం ప్రతిఘటన పోరాటంలో అసువులు బాసిన తొలి అమరవీరుడు దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతి సదస్సును జయప్రదం చేయాలని సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ ఆవునూరి మధు ప్రజలకు, పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆదివారం ఇల్లెందు న్యూడెమోక్రసీ కార్యాలయంలో జరిగిన దొడ్డి కొమరయ్య వర్ధంతి సదస్సు పోస్టర్లను మధు ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో నేడు దేశంలో పెట్రేగిపోతున్న ఫాసిజానికి వ్యతిరేకంగా, హిందూ మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కారిడార్ల పేరుతో, సెజ్‌ల, పరిశ్రమల పేరుతో వేలాది ఎకరాల ప్రభుత్వ భూములను దోచుకు తింటున్నారని విమర్శించారు. ఆదివాసీలను, గిరిజనులను, పేద ప్రజలను అణిచి వేసే కుట్రలు రోజురోజుకు పెరిగిపోతున్నాయన్నారు. ప్రజలకు కావాల్సిన చట్టాలను చేయకుండా భారత రాజ్యాంగాన్ని మార్చివేసే దుర్మార్గమైన విధానాలను ప్రభుత్వాలు పాలకులు తీసుకొస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో దొడ్డి కొమరయ్య లాంటి త్యాగాలను నెమరు వేసుకుంటూ మరో స్వతంత్ర పోరాటానికి ప్రతిఘటన పోరాట సిద్ధాంత వెలుగులో అన్యాయాలకు, రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై తిరుగుబాటుకు సిద్ధం కావాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ నాయకులు ఏనుగుల ప్రకాష్,కొక్కు సారంగపాణి,పూనెం రంగన్న,పుచ్చకాయల వెంకటేశ్వర్లు,మోడు మాలు,వాంకుడోత్ మోతిలాల్,జోగ క్రిష్ణ, బానోతు సంతు, ఎనగంటి రమేష్, పూసం కృష్ణ,జనగం వాసు తదితరులు పాల్గొన్నారు.

## టిబిజికెఎస్ కేంద్ర ఉపాధ్యక్షుడిగా కూసన ఎన్నిక








కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) - సింగరేణి తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం కేంద్ర నూతన కమిటీని ఎన్నిక చేశారు. కార్పోరేట్, కొత్తగూడెం ఏరియా టిబిజికెఎస్ కేంద్ర ఉపాధ్యక్షుడిగా కూసన వీరభద్రం, కార్పోరేట్ ఉపాధ్యక్షుడిగా తుమ్మ శ్రీనివాస్‌ను, కొతగూడెం ఏరియా ఉపాధ్యక్షుడిగా గడప రాజయ్యను నియమిస్తూ యూనియన్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి ఆదివారం ఉత్తర్వులు జారీచేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ తమపై నమ్మకంతో కేంద్ర కమిటీకి తమను నియమించినందుకు మిర్యాల రాజీరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## పచ్చదనానికి మించిన సంపద లేదు

### -పర్యావరణ ప్రేమికుడు మంగీలాల్

మణుగూరు, సూర్య (మేజర్‌న్యూస్) - ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ (సిఎండి)ఎన్ బలరాం నాయక్ (ఐఆర్ఎస్ ) స్ఫూర్తితో సింగరేణి సివిల్ రైల్వే కాంట్రాక్ట్ వర్కర్స్ ఆదివారం కొండాపురం సిఎస్‌పి రైల్వే ట్రాక్ సమీపంలో విద్యుత్ లైన్ లకు దూరంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త పర్యావరణ ప్రేమికుడు అంగోత్ మంగీలాల్ మాట్లాడుతూ సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాం ఎంతో పని ఒత్తిడితో ఉన్నప్పటికీ ఇప్పటికే 20 వేల పైచిలుకు మొక్కలు నాటారని వాటి సంరక్షణ బాధ్యతలు కూడా చూస్తున్నారని ఆయన స్ఫూర్తితో తామంత మొక్కలు నాటి వాటి సంరక్షణకు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మణుగూరు ఏరియా సింగరేణి యాజమాన్యం సహకారంతో త్వరలో స్థానిక జడ్పీ స్కూల్ ఆవరణలో కూడా పెద్ద ఎత్తున పండ్ల మొక్కలు నాటే కార్యక్రమానికి కార్యాచరణ చేపట్టామని ఆయన విలేకరులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ వర్కర్స్ కే గురుమూర్తి, యు శివమకృష్ణ, జి నాగేశ్వరరావు, శ్రీనివాస్ ఎం టైసన్, కే నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు సకాలంలో హాజరుకావాలి



కొత్తగూడెం కలెక్టరేట్ , సూర్య (మేజర్‌న్యూస్) - కలెక్టరేట్ లో సోమవారం నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. ప్రజలు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని చెప్పారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

## పెద్దమ్మతల్లిని అధికసంఖ్యలో దర్శించుకున్న భక్తులు

పాల్వంచ రూరల్, సూర్య (మేజర్‌న్యూస్) - మండలపరిధిలోని కేశవాపురం - జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) ఆదివారం సందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధికసంఖ్యలో విచ్చేయడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుండే తమను చల్లంగా చూడాలని వేడుకుంటూ బోనాలు సమర్పించినారు. భక్తులకు అవసరమైన ప్రత్యేక దర్శనమునకు క్యూలైన్లు, ఉచిత పులిహోర ప్రసాద వితరణ, మంచినీటి వసతి తదితర ఏర్పాట్లను దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్.రజనీకుమారి, సిబ్బంది పర్యవేక్షించినారు.



